



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 13 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా సోమవారం 24 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 13 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, MON 24 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## మానవ రూపంలో అవతరించిన


# దేవుడు సత్యసాయి

### పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

### వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ
- డబ్బు, పదవి ఉన్నా లభించని ప్రశాంతత పుట్టపర్తిలో దొరుకుతుందని ప్రముఖులు ఇక్కడికి వస్తారు: సీఎం చంద్రబాబు
- ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు: సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి
- పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య
- తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన





పెన్ పవర్ డెస్క్:శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి..

వివరాలు 2లో..




## భారత్ ఒక హిందూ దేశం



- దండయాత్రల రోజులు పోయాయి, రామాలయంపై జెండా ఎగిరిందన్న భగవత్
- భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించిందని వ్యాఖ్యలు
- సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- లక్నోలో జరిగిన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరు

వివరాలు 2లో..

## తేజస్ పైలట్ అంత్యక్రియలు..

### భర్తకు కన్నీటి వీడ్కోలు చెప్పిన భార్య అఫ్షాన్ అక్తర్



దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ ఫైటర్ జెట్ కూలిపోవడంతో మృతిచెందిన పైలట్, వింగ్ కమాండర్ నమాన్ష్ సయాల్ అంత్యక్రియలు హిమాచల్ ప్రదేశ్ లో జరిగాయి. ఆదివారం (నవంబర్ 23) కాంగ్రా జిల్లాలోని

వివరాలు 2లో..

### సింధూ ప్రాంతం భారత్ లో భాగమే..

## సరిహద్దులు ఏ క్షణాన్నైనా మారవచ్చు

### రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్



పాకిస్తాన్ లోని సింధూ భూభాగంపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంచలన కామెంట్స్ చేశారు. ప్రస్తుతం సింధూ భూభాగం పాకిస్తాన్ లో ఉండొచ్చుకానీ అది ఎప్పటికీ భారత్ లో భాగమే అన్నారు. సరిహద్దులు మారవచ్చు...

వివరాలు 2లో..

## సెన్యార్' వస్తోంది.. మళ్లీ అలజడి రేపుతోంది..!

- బంగాళాఖాతంలో 'సెన్యార్'... ముంచుకొస్తున్న తుపాను ముప్పు
- బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం
- రాగల కొన్ని రోజుల్లో తుసానుగా మారే అవకాశం
- అండమాన్ నికోబార్ దీవులకు భారీ వర్ష సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక
- తుపాను గమనంపై ప్రస్తుతానికి వీడని అనిశ్చితి



బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలక్కా జలసంధి, దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో వాయుగుండంగా, ఆ తర్వాత తుపానుగా బలపడనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సూచించిన 'సెన్యార్' అనే పేరును ఖరారు చేయనున్నారు. అరబిక్

వివరాలు 2లో..

## సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్

- చంద్రబాబు పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారన్న జగన్
- పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ
- దుబారా ఖర్చులకు కోట్లు కేటాయిస్తూ రైతులను విస్మరించారని ఆరోపణ
- ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి నిర్వీర్యం చేశారని ధ్వజం
- ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు కాలర్ పట్టుకునే రోజు వస్తుందని హెచ్చరిక



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని

వివరాలు 2లో..

## 'నాసిన్' కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్...

### ఉపరాష్ట్రపతితో కలిసి హాజరైన మంత్రి లోకేశ్



వివరాలు 2లో..

- పాలసముద్రం నాసిన్ కేంద్రంలో ఉపరాష్ట్రపతి, మంత్రి లోకేశ్ పర్యటన
- వికసిత్ భారత్ నిర్మాణంలో సివిల్ సర్వెంట్లదే కీలకపాత్రన్న ఉపరాష్ట్రపతి
- పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాలని అధికారులకు సూచన
- జీఎస్టీని చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన సీపీ రాధాకృష్ణన్
- బృంద స్ఫూర్తితో పనిచేయాలని యువ అధికారులకు దిశానిర్దేశం

## నా జీవిత కథను నేనే చెప్పాలి

- తన ఆటోబయోగ్రఫీ రాసే ఆలోచనలో ఎలాన్ మస్క్
- తన జీవిత పాఠాలను ఇతరులతో పంచుకోవాలని ఆసక్తి
- వాల్టర్ ఐసాక్‌సన్ బయోగ్రఫీ తర్వాత ఈ ప్రకటన
- మస్క్ రాజకీయ అభిప్రాయాలు, ఏఐ ప్రయోగాలపై పుస్తకంలో ప్రస్తావన?
- ఐసాక్‌సన్ పుస్తకం ఆధారంగా సినిమా నిర్మాణం

టెస్లా సీఈఓ, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తన స్వీయచరిత్రను రాసే ఆలోచనలో ఉన్నారు. తన జీవితానుభవాలు, నేర్చుకున్న పాఠాలను ప్రపంచంతో పంచుకోవాలనే ఉద్దేశంతో ఉన్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రముఖ రచయిత వాల్టర్ ఐసాక్‌సన్ 2023లో మస్క్‌పై రాసిన బెస్ట్



వివరాలు 2లో..



## బీహార్ ఎన్నికల్లో రిగ్గింగ్..

### ప్రశాంత్ కిశోర్ సంచలన ఆరోపణలు

- ఆధారాలు లేవు కానీ తన ఆరోపణలు మాత్రం నిజమేనన్న పీకే
- ఎక్కడో ఏదో తప్పు జరిగిందని సందేహం వ్యక్తం చేసిన జన్ సురాజ్ పార్టీ చీఫ్
- ఎన్నికల ముందు మహిళలకు రూ.10 వేలు పంచడంపై అధికార పార్టీపై ఫైర్

వివరాలు 2లో..

### నేడు సుప్రీంకోర్టుకు

# కొత్త సీజే...

### జస్టిస్ సూర్యకాంత్ గతంలో ఇచ్చిన కీలక తీర్పులు ఇవిగో!

- భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్
- సోమవారం బాధ్యతలు స్వీకరించనున్న నూతన సీజేఐ
- 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగింపు
- ఆర్టికల్ 370, పెగాసస్, దేశద్రోహం వంటి సంచలన కేసుల్లో భాగస్వామ్యం
- హరియాణాలోని సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి సుప్రీంకోర్టు శిఖరాగ్రానికి

భారత న్యాయవ్యవస్థలో ఒక నూతన అధ్యాయానికి తెరలేవనుంది. సుప్రీం కోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో,



వివరాలు 2లో..




## నేడు సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

- మొదటి పేజి తరువాయి

ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టను న్నారు. ఈ నియామకానికి సంబంధించిన ప్రక్రియ అక్టోబర్ 30న పూర్తయింది. ఆయన ఈ పదవిలో 2027 ఫిబ్రవరి 9 వరకు, అంటే సుమారు 15 నెలల పాటు కొనసాగుతారు. తన కెరీర్‌లో అనేక చరిత్రాత్మక, సంచలనాత్మక తీర్పులలో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై న్యాయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

**సాధారణ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి..!**

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. తన న్యాయవాద వృత్తిని హిసార్ జిల్లా కోర్టులోనే ప్రారంభించి, ఆ తర్వాత పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అక్కడి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రాజ్యాంగపరమైన అంశాలు, పౌర స్వేచ్ఛ, ఎన్నికల సంస్కరణలు, లింగ సమానత్వం వంటి అనేక కీలక కేసుల విచారణలో ఆయన తనదైన ముద్ర వేశారు.

**జస్టిస్ సూర్యకాంత్ కీలక తీర్పులు**

జస్టిస్ సూర్యకాంత్ తన కెరీర్‌లో దేశ గమనాన్ని ప్రభావితం చేసిన పలు రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా ఉన్నారు. ఆయన భాగస్వామి అయిన కొన్ని ముఖ్యమైన తీర్పులు ఇక్కడ ఉన్నాయి:ఆర్టికల్ 370 రద్దు: జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిన చరిత్రాత్మక ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ సభ్యుడిగా ఉన్నారు. ఇది ఆధునిక భారత న్యాయ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన తీర్పులలో ఒకటిగా నిలిచిపోయింది.దేశద్రోహం చట్టం (సెక్షన్ 124%ూా%): వలసపాలకుల కాలం నాటి దేశద్రోహం చట్టం వినియోగాన్ని నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల బెంచ్‌లో ఆయన కూడా ఉన్నారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించే వరకు కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయవద్దని ఆ తీర్పు ఆదేశించింది. ఇది భావప్రకటనా స్వేచ్ఛకు దక్కిన గొప్ప విజయంగా పరిగణించబడింది.పెగాసస్ స్పైవేర్ కేసు: పెగాసస్ స్పైవేర్ ద్వారా నిఘా ఆరోపణలపై విచారణ జరిపిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ పాలుపంచుకున్నారు. ఈ కేసులో సైబర్ నిపుణులతో ఒక కమిటీని నియమించిన కోర్టు.. "జాతీయ భద్రత పేరు చెప్పి ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేం" అని స్పష్టం చేసింది.ఎన్నికల పారదర్శకత: బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా 65 లక్షల మంది ఓటర్లను తొలగించిన వివరాలను బయటపెట్టాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేసింది.లింగ సమానత్వం: అన్యాయంగా పదవి నుంచి తొలగించబడిన ఒక మహిళా సర్పంచ్‌ను తిరిగి నియమించాలని తీర్పునివ్వడంతో పాటు, సుప్రీంకోర్టు సహా దేశంలోని అన్ని బార్ అసోసియేషన్లలో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లు రిజర్వ్ చేయాలని ఆదేశించారు.పీఎం భద్రతా లోపం: 2022లో పంజాబ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా జరిగిన భద్రతా లోపంపై విచారణకు జస్టిస్ ఇందు మల్హోత్రా నేతృత్వంలో కమిటీని నియమించిన ధర్మాసనంలో ఆయన భాగస్వామి.వన్ ర్యాంక్-వన్ పెన్షన్ (ఓఆర్ఓపీ): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఓఆర్ఓపీ పథకం రాజ్యాంగబద్ధమేనని ధ్రువీకరించిన బెంచ్‌లో ఆయన కూడా ఉన్నారు.

ఈ నేపథ్యంలో, ఆయన పదవీకాలంలో భారత న్యాయవ్యవస్థలో మరిన్ని కీలక సంస్కరణలు, చరిత్రాత్మక తీర్పులు వెలువడతాయని నిపుణులు ఆశిస్తున్నారు.

## సింధూ ప్రాంతం భారత్ లో భాగమే.. సరిహద్దులు ఏ క్షణాన్నైనా మారవచ్చు

- మొదటి పేజి తరువాయి

ఆ ప్రాంతం భారత్ కు తిరిగి రావొచ్చని అన్నారు. 1947లో దేశ విభజన తర్వాత సింధు నదికి సమీపంలో ఉన్న సింధ్ ప్రావిన్స్ ఆ ప్రాంతంలో నివసించిన సింధీ ప్రజలు భారతదేశానికి వచ్చినా ఆ ప్రాంతం పాకిస్తాన్‌లోనే ఉండిపోయింది.. అక్కడినుంచి వచ్చిన సింధ్ హిందువులు ఈ విషయాన్ని అంగీకరించడం లేదన్నారు రాజ్ నాథ్ సింగ్.

ఎల్ కే అద్వానీ లాంటి సింధ్ హిందువులు ముఖ్యంగా అతని తరానికి చెందినవారు..భారత్ నుంచి సింధు భూభాగం విడిపోయవడాన్ని ఇప్పటికీ అంగీకరించలేదన్నారు. ఇదే విషయాన్ని లాల్ కృష్ణ అద్వానీ తన పుస్తకంలో రాశారని అన్నారు. సింధు ప్రాంతంలోనేకాదు.. భారతదేశం అంతటా, హిందువులు సింధు నదిని పవిత్రంగా భావిస్తారు.. సింధ్‌లోని చాలా మంది ముస్లింలు కూడా సింధు నది నీరు మక్కాలోని ఆబ్-ఎ-జంజామ్ కంటే తక్కువ పవిత్రమైనది విశ్వసిస్తారు.. అని అద్వానీ జీ కోట్ అని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తన సోషల్ మీడియాలో ప్లాట్ ఫాం %శ%లో ఓ పోస్ట్ షేర్ చేసిన రాజ్ నాథ్ సింగ్.. సింధు ప్రస్తావన తెస్తూ.. నేడు సింధ్ భూమి భారతదేశంలో భాగం కాకపోవచ్చు..కానీ నాగరికత ప్రకారం..సింధ్ ఎల్లప్పుడూ భారత్ లో భాగంగానే ఉంటుంది. భూమి విషయానికొస్తే సరిహద్దులు మారవచ్చు.. ఎవరికి తెలుసు..రేపు సింధ్ మళ్ళీ భారతదేశానికి తిరిగి రావచ్చు.. సింధు నదిని పవిత్రంగా భావించే మన సింధ్ ప్రజలు ఎల్లప్పుడూ మనవారే. వారు ఎక్కడ ఉన్నా వారు ఎల్లప్పుడూ మనవారే అని రక్షణ మంత్రి అన్నారు.గతంలో కూడా రాజ్ నాథ్ సింగ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. సెప్టెంబర్ 22 మొరాకోలో భారతీయ ప్రవాసులతో మాట్లాడుతూ..పీఓకేలో ప్రజలు ఆక్రమదారులనుంచి విముక్తి కోరుతున్నారు..ఎటువంటి చర్యలు లేకుండానే భారత్ పీఓకేను తిరిగి పొందుతుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

## తేజస్ పైలట్ అంత్యక్రియలు..

- మొదటి పేజి తరువాయి

పాటియా ల్కర్ లో బాధాతప్త హృదయాలతో నమాన్స్ సయాల్ కు వీడ్కోలు పలికారు. వింగ్ కమాండర్ గా పనిచేస్తున్న నమాన్స్ భార్య అప్షాన్ అక్తర్ కన్నీటితో నివాళు లర్పించారు. సయాల్ భౌతిక కాయాన్ని ఆయన పూర్వీకుల గ్రామం అయిన పాటియాల్కర్ లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. 34ఏళ్ల నమాన్ష్ సయాల్ కు భార్య , ఆరేళ్ల కూతురు, తల్లిదండ్రులు ఉన్నారు. సయాల్ మరణవార్తతో గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. వింగ్ కమాండర్ సయాల్ అంకిత భావం గల యుద్ధ పైలట్ అని IAF కొనియాడింది. అచంచలమైన నిబద్ధత, అసాధారణ నైపుణ్యం, అలుపెరుగని కర్తవ్య దీక్షతో దేశానికి సేవ చేశారని , ఆయన మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ , విషాద సమయంలో పైలట్ కుటుంబానికి అండగా నిలుస్తామని IAF తెలిపింది. దుబాయ్ ఎయిర్ షో సందర్భంగా అల్ మక్తూమ్ ఎయిర్ బేస్ లో నెగెటిల్ జి విన్యాసం చేస్తుండగా తేజస్ ఫైటర్ జెట్ కూలిపోవడంతో శుక్రవారం వింగ్ కమాండ్ నమాన్స్ సయాల్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ ని ఆదేశించింది IAF %రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సహా ఉన్నతాధికారులు వింగ్ కమాండర్ సియాల్‌కు నివాళులర్పించారు. తేజస్‌ను తయారు చేసే హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (%నూూా%) కూడా IAF పైలట్ దురదృష్టవశాత్తూ మరణం పట్ల విచారం వ్యక్తం చేసింది.

## నా జీవిత కథను నేనే చెప్పాలి

- మొదటి పేజి తరువాయి

సెల్లర్ బయోగ్రఫీ గురించి ఒక యూజర్ చేసిన పోస్ట్‌కు మస్క్ స్పందించారు. "నా కథను నేనే చెప్పాలి. నా జీవితంలో నేను నేర్చుకున్న పాఠాలను ఇతరులకు ఉపయోగపడేలా పంచుకోవాలి" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఐసాక్‌సన్ పుస్తకం మస్క్ బాల్యం నుంచి 2022లో ట్విట్టర్ కొనుగోలు వరకు అనేక విషయాలను ప్రస్తావించినా, ఇంకా చెప్పాల్సిన కథలు చాలా ఉన్నాయని మస్క్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఒకవేళ మస్క్ పుస్తకం రాస్తే, 2023 నుంచి 2025 మధ్య కాలంలోని కీలక పరిణామాలకు అందులో చోటు దక్కే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆయన రాజకీయ రంగ ప్రవేశం, ట్రంప్‌కు మద్దతు, టెస్లా భవిష్యత్ ప్రణాళికలు, ఆప్టిమస్ రోబో ద్వారా 20 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువ లక్ష్యం, %ఇూా×% ద్వారా కృత్రిమ మేధస్సు రంగంలో చేస్తున్న ప్రయోగాలు వంటి అంశాలను వివరించవచ్చని అంచనా వేస్తున్నారు.ఇదిలా ఉండగా, మస్క్‌కు అత్యంత దగ్గరగా ఉండి బయోగ్రఫీ రాసిన ఐసాక్‌సన్ సైతం ఇటీవల మస్క్ రాజకీయ ప్రవేశాన్ని విమర్శించడం గమనార్హం. మరోవైపు, ఐసాక్‌సన్ రాసిన పుస్తకం ఆధారంగా ప్రముఖ ఫిల్మ్ స్టూడియో %ూా%24 ఒక సినిమాను కూడా నిర్మిస్తోంది. దీనికి డారెన్ ఆరోనాఫ్‌స్కీ దర్శకత్వం వహించనున్నారు. పుస్తకం, సినిమా ఆలోచనలు ఉన్నప్పటికీ, మస్క్ ప్రస్తుతం తన పూర్తి దృష్టిని టెస్లాపైనే కేంద్రీకరించినట్లు తెలుస్తోంది.

# మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

- మొదటి పేజి తరువాయి

ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు" అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు" అని స్మరించుకున్నారు. కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు.సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు. ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు.సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం)గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు.సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు.ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

## భారత్ ఒక హిందూ దేశం

భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు.భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని

ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచివేతలు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు.పౌరులందరూ ధర్మం, కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపాయిల తిరుగుబాటు అమరవీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.

## బీహార్ ఎన్నికల్లో రిగ్గింగ్..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) ఒక్క సీటు కూడా గెల్చుకోకపోవడంపై ఆ పార్టీ చీఫ్, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తాజాగా మరోమారు స్పందించారు. మొన్నటి ఎన్నికల్లో ఎక్కడో ఏదో తప్పు జరిగిందని సందేహం వ్యక్తం చేశారు. పోలింగ్ కు ముందు తమ బృందం సేకరించిన ప్రజాభిప్రాయానికి, ఎన్నికల ఫలితాలకు అస్సలు సంబంధమే లేదని చెప్పారు. ప్రజాభిప్రాయానికి పూర్తి వ్యతిరేకంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. అయితే, ఈ విషయాన్ని నిరూపించేందుకు తనవద్ద సరైన ఆధారాలు లేవని కూడా ఆయన చెప్పారు. తన పార్టీ ఒక్క సీటును కూడా గెల్చుకోలేకపోవడం తనకు బాధ కలిగించిందని అన్నారు. ఈ ఓటమితో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. వచ్చే ఐదేళ్లు బీహార్ లోనే ఉంటానని, ప్రజల్లోకి వెళతానని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. ఈవీఎంలను మార్చారని ఆరోపించాలంటూ తనను కొందరు కోరుతున్నారని ప్రశాంత్ కిశోర్ మీడియాకు తెలిపారు. అయితే, ఓటమి పాలైన తర్వాత ప్రతీ అభ్యర్థి చేసే ఆరోపణలు ఇవేనని అన్నారు. అదే సమయంలో ప్రజలకు అస్సలు పరిచయమే లేని పార్టీలకు కూడా లక్షలాది ఓట్లు పోలవడంపై తనకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేం దుకు ప్రస్తుతానికి తన వద్ద ఆధారాలు లేవని ఆయన వివరించారు.అయితే, ప్రాథమికంగా ఏదో జరిగిందనేది మాత్రం స్పష్టమని, అదేంటనేదానికి ప్రస్తుతం తన వద్ద సమాధానం లేదన్నారు. క్షేత్రస్థాయిలో చాలా విషయాలు పొంతన కుదరడం లేదని ఆయన చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అధికార ఎన్డీయే కూటమి రాష్ట్రంలోని మహిళలకు రూ.10 వేలు పంచడంపై ప్రశాంత్ కిశోర్ విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఆ పథకం తీసుకురాకుంటే ఎన్డీయే కూటమి ఘోరంగా ఓటమి పాలయ్యేదని పీకే అభిప్రాయపడ్డారు.

## 'నాసిన్' కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్...

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ కేంద్రంలో సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ అధికారులను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో సివిల్ సర్వెంట్లు కీలకపాత్ర పోషించాలని, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

జీఎస్టీని ఒక చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన ఆయన, ఇది భారత పరోక్ష పన్నుల వ్యవస్థను ఎంతో సరళీకృతం చేసిందన్నారు. పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సమాజ ప్రయోజనాల కోసం రూపొందించిన చట్టాలను కచ్చితంగా అమలు చేసినప్పుడే వాటి ఫలాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. అధికారులు వ్యక్తిగత ప్రతిభ కంటే బృంద ప్రతిభకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమష్టి కృషితోనే గొప్ప లక్ష్యాలను సాధించగలమని అన్నారు. నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి '%ఱ+ూ% కర్మయోగి' ప్లాట్‌ఫాం ఒక అద్భుతమైన వేదిక అని ప్రశంసించారు. వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలని, నూతన సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని యువ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024లో ఈ నాసిన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. అప్పటి నుంచి ఈ కేంద్రం కస్టమ్స్, జీఎస్టీ పరిపాలనలో దేశంలోనే ఒక ప్రముఖ శిక్షణా సంస్థగా మారిందని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దార్శనిక నాయకుల వల్లే బలమైన, ఆత్మనిర్భర్ భారత్‌కు పునాదులు పడ్డాయని, వారి స్ఫూర్తితో అధికారులు ముందుకు సాగాలని అన్నారు.అంతకుముందు నాసిన్ కేంద్రానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, మంత్రి లోకేశ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, నాసిన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సెన్యార్' వస్తోంది.. మళ్లీ అలజడి రేపుతోంది..!

- మొదటి పేజి తరువాయి

భాషలో 'సెన్యార్' అంటే 'సింహం' అని అర్థం. ఈ నేపథ్యంలో ఏపీ, తమిళనాడు, ఒడిశా, బెంగాల్ వంటి తీర ప్రాంత రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. తుపాను గమనం, దాని ప్రభావంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**దశలవారీగా బలపడనున్న వ్యవస్థ**

ప్రస్తుతం సుస్పష్టంగా కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం, పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. వాయుగుండంగా మారిన తర్వాత, కేవలం 48 గంటల వ్యవధిలోనే ఇది మరింత బలపడి తుపానుగా రూపాంతరం చెందుతుందని స్పష్టం చేశారు. తుపాను ఏర్పడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, ఐఎండీ శనివారం ఒక ప్రత్యేక సందేశాన్ని జారీ చేసింది. ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం వాతావరణ శాఖ ప్రోటోకాల్‌లో ఒక భాగం. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

**అధికార యంత్రాంగం అప్రమత్తం**

ఈ వాతావరణ మార్పులను తాము నిశితంగా గమనిస్తున్నామని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ వ్యవస్థ వాయుగుండంగా మారిన క్షణం నుంచి ప్రతి 6 గంటలకు ఒకసారి, తుపానుగా రూపాంతరం చెందిన తర్వాత ప్రతి 3 గంటలకు ఒకసారి ప్రత్యేక బులెటిన్లను విడుదల చేస్తామ ని ఆయన వివరించారు. దీనివల్ల ప్రజలను, ప్రభుత్వ యంత్రాం గాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఇవి ప్రాథమిక హెచ్చరికలు మాత్రమేనని, తుపాను తీరం దాటే ప్రదేశం, సమయంపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు.

**అండమాన్‌కు భారీ వర్ష సూచన**

తుఫాను ప్రభావంతో నవంబర్ 22 నుంచి 27 వరకు అండమాన్, నికోబార్ దీవుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది.

అల్పపీడన వ్యవస్థ బలపడే కొద్దీ గాలి వేగం మరింత పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల మత్స్యకారులు తక్షణమే సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని సూచించింది.

**గమనంపై వీడని ఉత్కంఠ**

ప్రముఖ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెదర్ కూడా ఈ వ్యవస్థ తుపానుగా మారుతుందని అంచనా వేసింది. అయితే, దాని మార్గంపై ఇప్పటికీ అనిశ్చితి నెలకొందని స్కైమెట్ చీఫ్ జి.పి. శర్మ పేర్కొన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాలను వదిలిపెట్టి, పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ వైపు పయనించే అవకాశాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు.

అయినప్పటికీ, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుల గమనాన్ని ముందుగా అంచనా వేయడం చాలా కష్టమని, అల్పపీడన వ్యవస్థ మరింత బలపడ్డాకే దాని మార్గంపై ఒక స్పష్టత వస్తుందని తెలిపారు. భారతదేశ ప్రధాన భూభాగంపై దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందో చెప్పడానికి మరికొన్ని రోజులు పడుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అనవసరమైన ఆందోళనకు గురికావొద్దని, అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాలని సూచించారు.

## సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్

- మొదటి పేజి తరువాయి

ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు.ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. "మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు" అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు.ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    ప్రశ్నించడం మన హక్కు


శ్రీ పొట్టి శ్రీరాములు

తిరుపతి | నెల్లూరు | చిత్తూరు


## అన్ని మతాలు ఒక్కటేనని సత్యసాయి నిరూపించారు

### ఏపీ సీఎం చంద్రబాబు

: పుట్టపర్తి: పుణ్యభూమి పుట్టపర్తిలో ఒక లక్ష్యం కోసం సత్యసాయి అవతరించారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహిస్తున్న శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. “సత్యసాయి ఒక ఉద్దేశంతో ఈ లోకానికి వచ్చి దాని కోసమే జీవించారు. మన కోసం సాయి సిద్ధాంతాన్ని ఇచ్చి వెళ్లారు. తన బోధనలతో కోట్ల మందిని ప్రభావితం చేయగలిగారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం గురించి చెప్పారు. సత్యం, ధర్మం, ప్రేమ, శాంతి, అహింసా సిద్ధాంతాలుగా నూతన అధ్యాయం ప్రారంభించారు. మానవ రూపంలో మనం చూసిన దైవ స్వరూపం శ్రీసత్యసాయి. శతజయంతి సందర్భంగా ఆయన సేవలు స్మరించుకుందాం.1960లో బాబా స్థాపించిన శ్రీసత్యసాయిబాబా సంస్థలతో సేవలకు ఒక రూపం వచ్చింది. తన మహిమలతో అన్ని మతాలు ఒక్కటేనని ప్రత్యక్షంగా నిరూపించారు. సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. వివిధ దేశాల అధినేతలు వచ్చి ఆయన్ను దర్శించుకున్నారు. భగవాన్ సాయి సిద్ధాంతం ప్రపంచమంతా వ్యాపించింది. దాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయిబాబా ట్రస్టు ద్వారా సేవలను ప్రపంచవ్యాప్తం చేశారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా నిస్వార్థ సేవలకు నిలువెత్తు రూపమయ్యారు. 102 సత్యసాయిబాబా పాఠశాలల్లో 60 వేల మంది చదువుతున్నారు. ట్రస్టు ఆసుపత్రుల ద్వారా రోజుకు 3 వేల మందికి పైగా రోగులకు చికిత్స అందుతోంది. ప్రజల దాహార్తి తీర్చడానికి రూ.550 కోట్లు ఖర్చు పెట్టి నీరందించారు. 7.50 లక్షల మంది యాక్టివ్ సేవాదళ్ సభ్యులున్నారు. సత్యసాయి మనకు ఇచ్చిన సిద్ధాంతాలను అంతా ఆచరించాలి. ఉత్సవాలను ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహిస్తున్నాం” అని చంద్రబాబు అన్నారు.




## ప్రపంచ దేశాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది



హైదరాబాద్: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో హిల్ వ్యూ ఆడిటోరియంలో శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరుగుతున్నాయి. సత్యసాయి బాబా ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రపంచవ్యాప్తమయ్యాయని, పేద ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. మానవసేవే మాధవసేవ అని నమ్మి సత్యసాయి ఆచరించారని, సత్యసాయి ప్రపంచమంతా ప్రేమను పంచారన్నారుసత్యసాయి లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారని, తన సేవల ద్వారా లక్షల మందికి తాగునీరు అందించారని ఉపరాష్ట్రపతి తెలిపారు. ప్రపంచదేశాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని, తమిళనాడులో తాగునీటి సదుపాయం కల్పించి ప్రజల దాహార్తి తీర్చారు. దేశ, విదేశాల్లో సత్యసాయిబాబా సిద్ధాంతాలు అమలవుతున్నాయని, సత్యసాయి ట్రస్టుకు లక్షల మంది వాలంటీర్లు ఉన్నారని ఆయన వివరించారు.

## సత్యసాయి ప్రేమతో మనుషులను గెలిచారు: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

పుట్టపర్తి: సత్యసాయి మనుషుల్లో దేవుడిగా శాశ్వత స్థానం ఏర్పరచుకున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. “సత్యసాయి మానవ సేవే మాధవ సేవ అని బోధించడమే కాదు.. అమలు చేశారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించి చూపించారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని చేరడానికి అవసరమైన ధైర్యాన్ని అందించారు. 140 దేశాల్లో సత్యసాయిబాబాకు భక్తులున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నారు. సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనడం అరుదైన అవకాశం. ఆయన ప్రేమతో మనుషులను గెలిచారు.. సేవలతో దేవుడిగా అందరి హృదయాల్లో ముద్ర వేసుకున్నారు. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారు. ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత. ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్టు నెరవేర్చింది. కేజీ నుంచి పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్య అందించారు. చివరి దశలో ఉన్న లక్షల మంది పేదలకు సరైన వైద్యం అందించారు. పాలమూరు వంటి వలస జిల్లాకు తాగునీటి సదుపాయం కల్పించారు. అనంతపురం జిల్లాతో పాటు తమిళనాడులోనూ తాగునీటి సమస్యను పరిష్కరించారు” అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## దేశంలో మొదటి వృత్తిపరమైన సన్యాసులు కాలాముఖులు..

### కాకతీయులకాలం కాలాముఖ గురువుల ప్రాచుర్యం...

కడప పెన్ పవర్ నవంబర్ 23 మతసంస్కృతి,విద్యను ప్రోత్సహించిన వారు....కాలాముఖ గురువులు .....!వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణకాశీ ,పంచనదీక్షేత్రం పుష్పగిరి శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలోని గాలి గోపురం పై దేశంలోనే మొట్టమొదటివృత్తిపరమైన సన్యాసులు కాలాముఖగురువులని నిర్ధారించే కుడ్యశిల్పముందని ఆదివారం రయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు.కాలాముఖ శైవశాఖ అనేది మధ్యయుగ కాలం నాటి ముఖ్యమైన శైవ శాఖలలో ఒకటన్నారు. వీరు భారతదేశంలో మొట్టమొదటి వృత్తిపరమైన సన్యాసులని చెప్పారు. కాలా ముఖులు లకులీశ్వరుని మూడో శిష్యుడైన కలానన (కౌరుష) నుంచి వచ్చిన వారేనని తెలిపారు. కాలముఖులంటే నల్లటి ముఖం, నల్లటి వస్త్రధారణ, నుదుటిపై నల్లటి చుక్కలు (రేఖలు) ధరించేవారని చెప్పారు.శివుడికి తమఆరాధనలో భాగంగా కొన్ని ప్రత్యేకమైన, కఠినమైన వ్రతాలను పాటించేవారని వివరించారు. వీరు విద్యాపరమైన మతాలను స్థాపించి మన సంస్కృతి విద్యను ప్రోత్సహించేలా చేసే వారిని తెలిపారు. కాలా ముఖులు ఉగ్ర ,సన్యాసి రూపాలలో శివ భకి నొక్కి చెప్పే లకులీశ పశుపత సంప్రదాయాన్ని అనుసరించే వారన్నారుకాకతీయుల కాలంలో ప్రాచుర్యం పొందిన కాలాముఖులకాలక్రమేనా శ్రీవిద్యా, వీరశైవం(లింగాయత )వంటి ఇతర శైవశాఖలపెరుగుదలసామాజిక మార్పుల వల్ల , వీరి కఠినమైన ఆచారాల వల్ల కాలాముఖుల ప్రాచుర్యకోల్పోయిందని చెప్పారుఈ శిల్పంలో ఎడమ వైపు ఒక కాలా ముఖ గురువు నిలుచుని ఉంటే, కుడివైపు మరొక కాలముఖగురువు పద్మాసనంలో కూర్చుని ఉన్నారని వివరించారు. మధ్యలో ఉన్న శివలింగానికి నిలుచున్న గురువు అభిషేకం చేస్తున్నారని తెలిపారు. కొద్దిగా నడుము వంచి పొడువాటి నల్లటి



గడ్డంతో,జంధ్యం ధరించి, తలపై టోపీ పెట్టుకొని ఉన్నట్లు ఆనాటి శిల్పులు చెక్కిన ప్రత్యేకమైన శిల్పమిదని చెప్పారు. పద్మాసన భంగిమలో ఉన్న కాలాముఖగురువు తన రెండు చేతులను వక్షస్థలంపై ఉంచుకొని ఉన్నట్లు చిత్రీకరించారని వెల్లడించారు..

## తెలుగు ప్రతిభా పరీక్షల్లో అతికారి బ్రాహ్మణి కి రాష్ట్రస్థాయిలో మూడో బహుమతి..



కడప పెన్ పవర్ నవంబర్ 23 కడప పట్టణం లోని మోంట్ ఫోర్ట్ సీబీఎస్సీ స్కూల్ ఏడవ తరగతి విద్యార్థిని అతికారి బ్రాహ్మణి రాష్ట్రస్థాయి తెలుగు ప్రతిభా పరీక్ష లో మూడో బహుమతి పొందినట్లు తెలుగు అధ్యాపకులు సుస్వర శ్రీ ఆముదాల ప్రభాకర్ రెడ్డి శనివారం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాలలో ఈనెల ఆరవ తేదీన మన సంస్కృతి ఆధ్వర్యంలో తెలుగు ప్రతిభా పరీక్షను నిర్వహించారని ఆయన చెప్పారు.ప్రస్తుతం ఉపాధి అవకాశాలు పొందాలంటే ఆంగ్ల భాష పై నైపుణ్యం సంపాదించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో బలంగా నాటుకొని పోయిందని ఆయన హెచ్చరించారు. ఈ తరుణంలో మన సంస్కృతి వారు మన తెలుగుభాష పై నైపుణ్యం పెంచాలని, ప్రతిభను ప్రోత్సహించాలనే వారి సంకల్పం గొప్పదని కొనియాడారు.ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ బాల పసల మాట్లాడుతూ గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో ప్రాథమికంగా తెలుగు పై మక్కువ పెంచాల్సిఅవసరం ఉందని కోరారు.అతికారి బ్రాహ్మిణి ని రెవరెండ్ బ్రదర్ బాల పసల, ఆముదాల ప్రభాకర్ రెడ్డి, పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## పలమనేరు బాలాజీకి జనవిజ్ఞాన వేదిక సాహితీ పురస్కారం

పలమనేరు,పెన్ పవర్,నవంబరు 23,చిత్తూరులోని ఒక ప్రైవేటు విద్యాసంస్థలో ఆదివారం సాయంత్రం జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కార్యక్రమంలోజనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులుఅరుణ శివప్రసాద్, యుగంధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం చేతుల మీదుగా రచయిత,కవి,పెద్దపంజాణి ఎంపీడీవో,రాష్ట్ర తెలుగుభాషా పురస్కార గ్రహీత పలమనేరు బాలాజి జనవిజ్ఞాన వేదిక సాహితీ పురస్కారాన్ని అందుకున్నారు.కవి,కథా రచయిత,విమర్శకుడు, నవలాకారుడిగా నాలుగు ప్రక్రియల్లో రచనల ద్వారా తెలుగు సాహిత్య రంగంలో కృషి చేయడమే కాకుండా, జిల్లాస్థాయిలో,రాష్ట్రస్థాయిలో సాహిత్య కార్యక్రమాల నిర్వహణ ద్వారా యువ రచయితలను కవులను ప్రోత్సహిస్తూ అనేక విధాల సాహిత్య సేవ చేస్తున్నారని,అనేక అంతర్జాతీయ జాతీయ స్థాయిలో అనేక ప్రతిష్టాత్మక పురస్కారాల ద్వారా రాయలసీమ సాహిత్యానికి మంచి పేరు తీసుకువచ్చారని, రైతు సమస్యలను, మానవ సంబంధాలను, సున్నితమైన బాలలు, మహిళల సమస్యలను, కౌండిన్య అభయారణ్యంలో ఏనుగుల సమస్యలను తన రచనల్లో కళ్లకు కట్టినట్టుగా చిత్రిస్తారని, పలమనేరు బాలాజీని వక్తలు అభినందించారుఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు సుదర్శనా చారి,జయంతి,ఆర్కే మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కోమలరవీంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఏపీఎన్జీజీవో సంఘంలో ఉద్యోగులందరూ సభ్యత్వం తీసుకోవాలి


### అధ్యక్షులు ఆనందబాబు పిలుపు



పలమనేరు,పెన్ పవర్, నవంబరు 23,ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఏపీఎన్జీజీవో సంఘంలో తప్పనిసరిగా సభ్యులుగా చేరాలని ఆసంఘం తాలూకా అధ్యక్షులు ఆనంద బాబు పిలుపునిచ్చారు. సంఘంలో సభ్యత్వం ప్రతి ఉద్యోగికి అదనపు గౌరవాన్ని,భద్రతను ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్జీవో హోమ్ నందు వివిధ శాఖల ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ..పలమనేరు మున్సిపాలిటీ, రూరల్,గంగవరం, బైరెడ్డిపల్లి, వి.కోట మండలాల పరిధిలో పనిచేస్తున్న గెజిటెడ్ ఉద్యోగులు, నాన్-గెజిటెడ్ ఉద్యోగులు,అలాగే గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులు ఏపీఎన్జీజీవో సంఘంలో సభ్యులుగా చేరాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులసమస్యల పరిష్కారంలో ఏపీ ఎన్జీజీవో సంఘం ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆనందబాబు గుర్తుచేశారు

.ప్రభుత్వం నుండి ఉద్యో గులకు అందాల్సిన అన్ని అంశాల పైన,హక్కుల సాధన పైనా సంఘం రాష్ట్రఅధ్యక్షుడు విద్యాసాగర్ నాయకత్వంలో నిరంతరం పోరా టం జరుగుతోందని,ఈ పోరాటాలకు ఉద్యోగులందరి సహకా రం,సంఘటిత శక్తి అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి జయమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్య క్షులు హరి, జిల్లా రమణ, లక్ష్మీపతి,మోహన్ రాంప్ర సాద్, శ్రీనివాసులు, బిందు వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు సంఘకార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండు ఆవరణలో వృద్ధుడు మృతి !



పలమనేరు,పెన్ పవర్,నవంబరు 23,పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఆదివారం ఉదయం ఓ దుకాణం ముందు వృద్ధుడు మృతి చెంది పడి ఉన్నాడు.స్థానికులు కథనం మేరకు వివరాలు.. నియోజకవర్గ పరిధిలోగంగవరం మండలం, డ్రైవర్స్ కాలనీకి చెందిన గురువారెడ్డి (70) అనే వృద్ధుడు ఆదివారం ఉదయం పలమనేరు ఆర్టీసీ బస్టాండు ఆవరణలో విగతజీవిగా కనిపించాడు. గత కొన్ని రోజులుగా గురువారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారని,ఈ క్రమంలోనే మృతి చెంది ఉంటారని తెలుస్తోంది. కాగా పలమనేరు పోలీసులు సాధారణ మృతి కింద పరిగణించి మృతదేహాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## కార్మిక,ఉద్యోగులకు నష్టంచేసే లేబర్ కోడ్స్ రద్దుచేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా

పలమనేరు,పెన్ పవర్,నవంబరు 23,కార్మిక,ఉద్యోగులకు నష్టంచేసే లేబర్ కోడ్స్ రద్దుచేయాలని చిత్తూరు జిల్లా సిఐటియు అధ్యక్షులు గిరిధర్ గుప్తా డిమాండ్ చేశారు. ఆదివారం ఈమేరకు ఆయన ఆధ్వర్యంలో పట్టణ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉత్తర్వలను రద్దు చేయాలని లేబర్ కోడ్ కాపీలను దగ్ధం చేశారు.29 కార్మిక చట్టాల్ని రద్దు చేసి కార్పొరేట్లకు ఊడిగం చేయడం కోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.దేశ కార్మికవర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు,ఆందోళనలు, పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసిపోయాయని,ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటినుంచి కార్మికుల ఆగ్రహ జ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చింది.బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైంది.దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిస్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది.వేతనాల కోడ్ (2019),పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020),వృత్తిపరమైన భద్రత,ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్ (2020)లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.2020లో పార్లమెంట్ ఆమోదించిన కార్మిక చట్టాల ఈ నిర్ణయాన్ని జాతీయ కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రమశక్తిని అందించడం, ఫలితంగా వారు మరిన్ని ఆర్థిక లాభాలను గడించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని, జాతీయ కార్మిక సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి.ఈ కోడ్‌ల అమలు వల్ల కార్మికుల పని గంటలు పెరుగుతాయి.అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు హరించబడతాయి. అలాగే లేబర్ కోడ్‌లలో వేతనాలు అనే పదానికి కొత్తనిర్వచనం ఇచ్చారు. బోనస్,ఇంటి అద్దె అలవెన్స్,రవాణా భత్యం,కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారు. దానితోపాటు మొత్తం వేతనంలో ఈమినహాయింపులు 50 శాతం దాటరాదని షరతు విధించారు.




ఆర్థికవృద్ధిపైనే దృష్టి

సంపద పంపిణీ చేయకుండా ఆర్థిక వృద్ధిపై దృష్టి సారిస్తే నిరుద్యోగం పెరుగుతుందనే వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు.ఫలితంగా పారిశ్రామిక వర్గాలు, కార్పొరేట్లు శ్రమశక్తిని యధేచ్ఛగా దోచుకొనేందుకు మార్గం సుగమం అయింది.

ఔట్‌సోర్సింగేఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ నిబంధనలతో తక్కువ కాలవ్యవధికి కార్మికులను నియమించడం సులభమవుతుంది. నెలల కొద్దీ పని చేసి, పింఛను,గ్రాట్యుటీ, ప్రమోషన్ అవకాశాలు లభించవు.కార్మికులు ఎప్పటికీ ఔట్‌సోర్సింగ్‌లోనే ఉండిపోతారు.

సామాజిక భద్రత లేదు

అసంఘటిత రంగ కార్మికులకు ఇచ్చే భదఫలితంగా నిజమైన కార్మికులు అనేక ఆర్థిక ప్రయోజనాలు కోల్పోవాల్సి వస్తుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ద్వారా కార్మికులకు లభిస్తున్న రక్షణహక్కులు,కేంద్రం అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్‌లతో హరించుకుపోతాయి. ఉద్యోగ భద్రత కరువవుతుంది.మహిళలు,అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుల నిర్దిష్ట అవసరాలను పట్టించుకునే పరిస్థితి లేదు.కార్మికుల సంఖ్య పదిమందికంటే తక్కువ ఉన్న యూనిట్లను తనిఖీల నుంచి మినహాయించారు. దీనివల్ల పని ప్రదేశాల్లో భద్రత,ఆరోగ్యం,పని పరిస్థితులు మరింత హీనస్థాయికి చేరే ప్రమాదం ఉంది.అగ్ని ప్రమాదాలు,యంత్ర భద్రతా ప్రమాణాలపై బాధ్యత లేకుండా పోతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాజా, జయంతి,బిల్డింగ్ కార్యదర్శి అంజి,శ్రీ రామయ్య,సుధాకర్, ధనమ్మ,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# అందరిని ప్రేమించాలి సేవ చేయాలి అనే మార్గాన్ని అనుసరించాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి-ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు

వైఎస్ఆర్ కడప పెన్ పవర్ నవంబర్ 23: అందరిని ప్రేమించాలి%ో% అందరికీ సేవ చేయాలి అనే మార్గాన్ని అనుసరించేలా శ్రీ సత్యసాయి బాబా ప్రేరణ ఇచ్చారని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారుఆదివారం స్థానిక కనెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్లి కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,



డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...మానవాళికి సేవ చేయడమే భగవంతుని సేవ' అనే నమ్మకాన్ని సత్యసాయి బాబా ప్రచారం చేశారని అన్నారు. ఆయన ఆధ్యాత్మికతను నిస్వార్థ సేవను, వ్యక్తిగత పరివర్తనను అలవర్చుకోవాలని బోధించారన్నారు.సాయిబాబా లక్షలాది మంది సేవా మార్గాన్ని అనుసరించడానికి ప్రేరేపించారని అన్నారు. అనేక దేశాల్లోనూ ఆయన భక్తులు ప్రజలకు నిస్వార్థ సేవ అందిస్తున్నారన్నారుఈరోజు ప్రపంచ వ్యాప్తంగా సత్య సాయి బాబా జయంతి ఉద్యమాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. 1950 ఆశ్రమం స్థాపించినప్పుడు అనంతపురం జిల్లా వెనుకబడిన కరువు జిల్లాగా ఉండేదనీ ఆశ్రమం స్థాపించిన తర్వాత ఆ ప్రాంత ప్రజలకు వైద్యం విద్య త్రాగునీరును ఆశ్రమం ద్వారా అందించడం జరిగిందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను ఒక రూపాయి ఖర్చు లేకుండా అందించడం జరుగుతుందన్నారు. ఉన్నత స్థాయి వైద్య పరికరాలతో ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. 2008-09 సంవత్సరంలో హైదరాబాద్ నుంచి స్నేహితులతో కలిసి ఆయన దర్శనానికి వెళ్ళామని కలెక్టర్ గుర్తు చేసుకున్నారుఆయన సత్యసాయిబాబా సంస్థ ను ఏర్పాటుచేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు.సత్య సాయి బాబా సంస్థ ఎలాంటి లాభా పేక్ష లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అందించే వ్యాలెంటరీ వ్యవస్థను అందించడం జరిగిందన్నారు. ఆయన అందించిన వాలెంటరీ వ్యవస్థ రాష్ట్రంలో జరిగే పుష్కరాలు వంటి కార్యక్రమాలలో ప్రజలకు అనేక రకాలుగా సేవలందించడం జరుగుతోందన్నారు. ఆయన అందించిన లవ్ ఆల్ సర్వ్ ఆల్ నినాదాన్ని ఆధ్యాత్మిక భావాలను అనుసరించాలనీ కోరారుజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....శ్రీ సత్య సాయిబాబా దేవుడు బయటి లేదని మనలో నే ఉన్నారన్నారన్నారు. ఆయన అనుసరించిన సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఆయన స్థాపించిన ట్రస్టు ద్వారా అందించివిద్య, త్రాగు నీటి, వైద్య సేవలు ఎనలేవని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బోధించిన మార్గాలను అనుసరించి మానవత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారఈ కార్యక్రమంలో ఎస్డిసి వెంకటపతి,డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి జిల్లా పర్యాటకశాఖ అధికారి సురేష్ , కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు



## నేడు"రైతన్నా మీకోసం" కార్యక్రమం...

### మండల వ్యవసాయ అధికారి పి.చెన్నారెడ్డి..



సీతారాంపురం పెన్ పవర్బినవంబర్ 23

సీతారాంపురం మండలంలో నేటి నుంచి 29 వ తేదీ వరకు 'రైతన్నా మీకోసం' కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయధికారి పి. చెన్నారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ, అనుబంధశాఖల అధికారులు గ్రామాలలోని రైతుల ఇంటి దగ్గరకు వెళ్ళి సీఎం సందేశం వినిపించటం జరుగుతుందన్నారు. అనంతరం నీటిలభ్యత, డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయుట, టెక్నాలజీతో పంటలు పండించుట, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే ఐదు అంశములను రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు.రైతుకుటుంబ వివరాలు ఏపిఏఎల్ఎంపి యాప్ ద్వారా నమోదు చేస్తామని తెలిపారు. దీని ద్వారా రైతులకు ఆనసరమైన ఇన్పుట్స్, వ్యవసాయ యాంత్రీకరణ వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి డిసెంబరు నెలలో పంటల సాగుపై యాక్షన్ ప్లాను సిద్ధం చేయటం జరుగుతుందని తెలిపారు.

### కావలి ఐ ఎం ఏకి

## 2 ఉత్తమ సేవా అవార్డులు.



కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 23ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సాంవత్సరిక కాన్ఫరెన్స్లో కావలి ఐఎంఏ శాఖకు రెండు ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. ఇటీవల అన్నమయ్య జిల్లా రాజంపేటలోజరిగిన ఐఎంఏ రాష్ట్ర సాంవత్సరిక వేడుక ల్లో ఈ అవార్డులను కావలి ఐఎంఏ ప్రెసిడెంట్ డా క్టర్. కే.సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ గోపికృష్ణ, కోశాధికారి డాక్టర్.పి. శివప్రసాద్ లు జాతీయ ఐఎంఏ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు,సెక్రటరీల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. మొదటి అవార్డు "బెస్ట్ సోషల్ యాక్టివిటీ" క్రింద ఐ ఎం ఏ ప్రెసిడెంట్ కె డాక్టర్. కే. సుబ్బారావు అందుకోగా, ఉత్తమ కార్యదర్శి అవార్డు ను డాక్టర్ గోపికృష్ణ అందు కోవడం జరిగింది. కావలి ఐఎంఏ ఆధ్వర్యంలో 2024 -25 ఆర్థిక సంవత్సరంలో చేసిన గర్భకోశ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్లకు ఉచితంగా ప్రజలకు పరీక్షలు జరిపే క్యాంపులు నిర్వహించారు. ఇవికాక మరెన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి నందున ఈ అవార్డులు కావలి ఐఎంఏ కి లభించాయి. ఈ సందర్భంగా కావలి ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కే. సుబ్బారావు మాట్లాడుతూ కావలిలో ఐఎంఏ సభ్యులు, ఇతర స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, స్థానిక సామాజిక సేవకుల సహకారంతోనే, తాము ఈ ఘన విజయాన్ని సాధించగలిగినట్లు, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## అయ్యప్ప మహా పండి పూజ




బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 23.జొన్నవాడ దేవస్థానం గోపురం ముందు అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థాన సహాయ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# దేశంలో మొదటి వృత్తిపరమైన సన్యాసులు కాలాముఖులు..

కడప పెన్ పవర్ నవంబర్ 23 మతసంస్కృతి,విద్యను ప్రోత్సహించిన వారు.... కాలాముఖ గురువులు ....!వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణకాశీ ,పంచనదీక్షేత్రం పుష్పగిరి శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలోని గాలి గోపురం పై దేశంలోనే మొట్టమొదటివృత్తిపరమైన సన్యాసులు కాలాముఖగురువులని నిర్ధారించే కుడ్యశిల్పముందని ఆదివారం రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారుకాలాముఖ శైవశాఖ అనేది మధ్యయుగ కాలం నాటి ముఖ్యమైన శైవ శాఖలలో ఒకటన్నారు. వీరు భారతదేశంలో మొటమొదటి వృత్తిపరమైన సన్యాసులని చెప్పారు. కాలా ముఖులు లకులీశ్వరుని మూడో శిష్యుడైన కలానసా (కౌరుష) నుంచి వచ్చిన వారేనని తెలిపార కాలముఖులంటే నల్లటి ముఖం, నల్లటి వస్త్రధారణ, నుదుటిపై నల్లటి చుక్కలు (రేఖలు) ధరించేవారని చెప్పారు.శివుడికి తమఆరాధనలో భాగంగా కొన్ని ప్రత్యేకమైన, కఠినమైన వ్రతాలను పాటించేవారని వివరించారు. వీరు విద్యాపరమైన మఠాలను స్థాపించి మన సంస్కృతి విద్యను ప్రోత్సహించేలా చేసే వారిని తెలిపారు. కాలా ముఖులు ఉగ్ర ,సన్యాసి రూపాలలో శివ భకి నొక్కి చెప్పే లకులీశ

### కాకతీయులకాలం కాలాముఖ గురువుల ప్రాచుర్యం...

పశుపత సంప్రదాయాన్ని అనుసరించే వారన్నారుకాకతీయుల కాలంలో ప్రాచుర్యం పొందిన కాలాముఖులుకాలక్రమేనా శ్రీవిద్యా, వీరశైవం(లింగాయత )వంటి ఇతర శైవశాఖలపెరుగుదల,సామాజిక మార్పుల వల్ల , వీరి కఠినమైన ఆచారాల వల్ల కాలాముఖుల ప్రాచుర్యంకోల్పోయిందని చెప్పారు.ఈ శిల్పంలో ఎడమ వైపు ఒక కాలా ముఖ గురువు నిలుచుని ఉంటే, కుడివైపు మరొక కాలముఖగురువు పద్మాసనంలో కూర్చుని ఉన్నారని వివరించారు. మధ్యలో ఉన్న శివలింగానికి నిలుచున్న గురువు అభిషేకం చేస్తున్నారని తెలిపారు. కొద్దిగా నడుము వంచి పొడువాటి నల్లటి గడ్డంతో,జంధ్యం ధరించి, తలపై టోపీ పెట్టుకొని ఉన్నట్లు ఆనాటి శిల్పులు చెక్కిన ప్రత్యేకమైన శిల్పమిదని చెప్పారు. పద్మాసన భంగిమలో ఉన్న కాలాముఖగురువు తన రెండు చేతులను వక్షస్థలంపై ఉంచుకొని ఉన్నట్లు చిత్రీకరించారని వెల్లడించారు



# విజేతలకు బహుమతి ప్రధానం చేసిన డిఎస్పి.

కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 23కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలలోని పేద విద్యార్థులలో ప్రతిభావంతులను ప్రోత్సహించుటకు %చీవీమీ%(నేషనల్ మీన్స్ కమ్ మెర్రిట్ స్కాలర్ షిప్ ) ప్రవేశ పెట్టిన సందర్భముగా డిసెంబర్ 7వ తేది న జాతీయ స్థాయిలో ప్రభుత్వపాఠ శాలల లోని 8వ తరగతి విద్యార్థులకు జరుగబోవునేషనల్ మీన్స్ కమ్ మెర్రిట్ స్కాలర్ షిప్ ) పరీక్షలు నేపథ్యంలో రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు %వీఎ% ప్రసాద్ రావు, ఆధ్వర్యంలో వారి శ్రీమతి రత్నమ్మ పేరు మీద జిల్లా స్థాయిలో కావలి లో నిర్వహించిన, నమూనా పరీక్షలలో విజేతలకు డి.ఎస్.పి పి శ్రీధర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యం వి ప్రసాద్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ లో జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెర్రిట్ స్కాలర్ షిప్ ) పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి కేంద్ర ప్రభుత్వం 9వ తరగతి నుండి సీనియర్ ఇంటర్ వరకు 4సంవత్సరములు నెలకు 12,000 చొప్పున 48వేలు రూపాయలు వారి, బ్యాంకు ఖాతా లో జమ చేయబ డుతుంది అని, ఇది సువర్ణ అవకాశమని, 8వ తరగతి విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థ ల గౌరవ అధ్యక్షులు షేక్. బాష ప్రశంగిస్తూ ప్రసాద్ రావు విద్యార్థులలో సృజీనాత్మక శక్తీ, జిజ్ఞాస, మేధాశక్తి ని పెంపొందించుటకు, పేద విద్యార్థులకు ఉపయోగ పడే మంచికార్యక్రమము లు చేస్తు వారికీ వచ్చే పెన్షన్ లోనే కొంత ఉపయోగించి నేషనల్ మీన్స్ కమ్ మెర్రిట్ స్కాలర్ షిప్ ) నమూనా పరీక్షలు,



నిర్వహించి విజేతలకు, బహుమతులు ఇచ్చి ప్రోత్సాహించడం సంతోషకరవిషయమని అన్నారు. విద్యతో వస్తుంది వివేకం వివేకం తెస్తుంది సౌభాగ్యం విద్యార్థులు, ఇటువంటి మంచి సదా వకాశములను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమము లో విశ్వశాంతి రమణయ్య, మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాష, లోకసత్త %వీ%. మాలకొండా రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యా యులు %వీ%. అజిత్ బాబు, బాబ్జి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 23కావలి పట్టణం లత హాల్ సెంటర్ వడ్డీపాలెం వద్ద భవ్యంగా నిర్వహించిన వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,వార్డు నాయకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కావలి నియోజకవర్గం ప్రజల సంతోషంగా ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కావలిని కనకపట్నం అవుతుందనే మహిమాన్విత వాక్యాన్ని ముందుగానే ప్రకటించిన ఏకైక దేవదేవుడు బ్రహ్మంగారేనని పేర్కొన్నారు. బ్రహ్మంగారి ఆశీస్సులతో కావలిని నిజమైన కనకపట్నం చేసి చూపిస్తా" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాంతం అనేక దేవాలయాలతో సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో పవిత్రతను కలిగి ఉందని చెప్పారు. మొట్టమొదటి బ్రహ్మంగారి ఆలయ నిర్మాణం కూడా ఇక్కడే ప్రారంభమైందని గుర్తుచేశారు. నేడు మరింత అందంగా ఆలయాన్ని తీర్చిదిద్దిన కమిటీ సభ్యులను అభినందించారు.ఈ ప్రాంత అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయిస్తున్నట్టు ప్రకటించిన ఎమ్మెల్యే. మొత్తం రూ.2 కోట్లు 20 లక్షలతో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. కావలి పట్టణంలో అతిపెద్ద 100 అడుగుల రహదారి కూడా ఈ ప్రాంతంలో నిర్మించబడనున్నట్టు తెలిపారు. పూర్వీకులు ఈ ప్రాంతంలో దేవాలయాల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని, ఆలయాల వెనుక వైపు ఉన్న శ్రీ కలుగోళ శాంభవి ఆలయం ఈ ప్రాంత ఆధ్యాత్మిక మహత్యాన్ని పెంచుతోందని చెప్పారు.ఈ భూమి దేవా దేవుళ్ల కింకర్ల ఆశీస్సులతో నిండి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## సత్యసాయిబాబా శత జయంతి వేడుకల్లో మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 23 :సమాజ ప్రేమతత్వమే సత్యసాయిబాబా బోధన అని మనకు ఉన్నంతలో పదిమందికి ఉపయోగపడుతూ ఆధ్యాత్మిక చింతనతో జీవించడమే అత్యున్నత మానవ జన్మకు సార్ధకమని మోక్ష కైవల్యానికి మార్గమని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి ముత్యాలమ్మ గుడి లోని శ్రీ సత్య సాయి బాబా మందిరంలో సత్యసాయిబాబా శత వార్షికోత్సవం పూజాది కార్యక్రమాలు అత్యంత వేడుకగా నిర్వహించారు. సత్య సాయి బాబా మందిరాన్ని ప్రత్యేక పుష్పాలు అరటి మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పుష్పాలంకరణలు చేసి, శివపార్వతుల విగ్రహాలకు విశిష్ట అలంకారాలు చేశారు. ప్రత్యేక పుష్పాలతో సత్యసాయి జన్మదిన శుభాకాంక్షలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఆకర్షణీయంగా దీపాలను వెలిగించారు. శ్రీ సత్య సాయి బాబా శత వార్షికోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు ప్రారంభించారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయి సంకీర్తనాలతో విశేష భజనలు నిర్వహించారు. సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పేదలకు వస్త్రాలు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఎస్ సి వి నాయుడు ప్రసంగిస్తూ సత్య సాయి బాబా మానవ రూపంలోని దేవుడని అభివర్ణించారు. మనిషి రూపంలో భగవంతుడు సమాజ హితం కోసం మానవాళిని సన్మార్గంలో నడిపించేలా చేస్తారన్నారు. సత్య సాయి బాబా ఆధ్యాత్మిక చింతన పెంపొందించడంతోపాటు సాగునీరు, తాగునీరు, వైద్య సేవలు వంటి బహుత్కర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. సమాజాన్ని ప్రేమించండి, పరుల హితం కోరుకుంటూ సేవా మార్గంలో సాగాలన్న సత్య సాయి బాబా బోధన ఆచరించాలని కోరారు. మనసులో దేవుడికి పూజలు చేసి, మనస్సు దేవుడిపై లగ్నం చేసి ఆధ్యాత్మిక చింతనతో సామాజి హితాన్ని కోరుకుంటూ సన్మార్గంలో సాగి జీవితాన్ని సార్ధకం చేసుకుంటూ మోక్షమార్గాన్ని పొందాలని ఎస్సివి నాయుడు సూచించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ పూజాది కార్యక్రమాల్లో డాక్టర్ చంద్రశేఖర్, సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## బోళా శంకరుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి



శ్రీకాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 23 :జడ్జి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి ఆదివారం ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ సిహెచ్. మానవేంద్రనాథ్ రాయ్ కుటుంబ సమేతంగా విచ్చేశారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట

నెల్లూరు పెన్ పవర్ నవంబర్ 23.కొవూరులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో వుండాలి. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఇనమడుగులో హాస్పిటల్ నిర్మాణానికి సిఎస్ఆర్ ఫండ్స్ అందచేసిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య అందివ్వాలన్నది చంద్రబాబు నాయుడు తాపత్రయం. 18 నెలల కూటమి పాలనలో కోవూరు నియోజకవర్గంలో అనారోగ్య పీడితులకు దాదాపు 6 కోట్లు ఆర్థిక సహాయం అందించాం. నిరు పేదల ఆరోగ్య భద్రత కోసం అతి త్వరలోనే "యూనివర్సల్ హెల్త్ పాలసీ" విద్యా, వైద్యం రంగాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తాను. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నిరు పేదల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు "యూనివర్సల్ హెల్త్ పాలసీ" అనే విన్నూత్న పథకానికి శ్రీకారం చుట్టబోతున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఆమె శంఖుస్థాపన చేస్సారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సందర్భంగా శిథిలావస్థకు చేరిన ఇనమడుగు పి హెచ్ సి గురించి స్థానిక నాయకులు తన దృష్టికి తెచ్చారని తాను ఎమ్మెల్యే కాగానే నియోజకవర్గంలో ప్రజలకు వైద్య సదుపాయాల గురించి తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిని సందర్శించానన్నారు. నూతన భవన నిర్మాణానికి సంబంధించి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎంపి ప్రత్యేక చొరవ తీసుకొని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వారి ద్వారా హాస్పిటల్ నిర్మాణానికి 1 కోటి 98 లక్షల సిఎస్ఆర్ ఫండ్స్ మంజూరు చేయించారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24 గంటల డాక్టర్లు అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారికి ఆమె విజ్ఞప్తి చేశారు ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందివ్వాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యమని 18 నెలల కూటమి పాలనలో కోవూరు నియోజవర్గంలో అనారోగ్య పీడితలకు దాదాపు 6 కోట్ల ఆర్థిక సహాయం అందించి అందుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు కోవూరు నియోజకవర్గంలో కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం దిశగా తాను చేస్తున్న కృషిని ఆమె ప్రజలకు వివరించారు విద్య వైద్య రగాలలో కోవూరు నియోజవర్గాన్ని అగ్రగామిగా నిలుపాలన్నది తన సంకల్పం అన్నారు యూనివర్సల్ హెల్త్ పాలసీ అనే పథకాన్ని



చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టబోతున్నారని దీని ద్వారా పేదలకు ఏడాదికి ఉచితంగా 25 లక్షల విలువ చేసే వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. కోవూరు నియోజవర్గంలో రైతులు సుభిక్షంగా వుండాలని ఆమె ఆకాంక్షించారు ఇప్పటికే రైతులకు రెండు విడుదలగా యూరియా పంపిణీ చేపట్టామని 20 ఏళ్లుగా పూడికలు తీయని సాగునీటి కాలువలలో తన హయాంలో స్టీల్ క్లియర్ చేయడం సంతోషంగా ఉందన్నారు ఉగాది నాటికి పేదల ఇల్లు పట్టాలు పక్క ఇల్లు సమస్యలు పరిష్కరిస్తామని



ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత స్థానిక వైద్యాధికారి నిరంజన్ ఎంపీటీఓ శ్రీహరి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి ఎంపీటీసీ కొల్లారెడ్డి సునీల్ రెడ్డి వైస్ సర్పంచ్ చేజర్ల మహేష్ తెలుగుదేశం సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి చర్చి మదన్ రెడ్డి నల్లపారెడ్డి సురేష్ రెడ్డి స్థానిక నాయకులు తోట వెంకటేశ్వర్లు చింతలపూడి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

### గత పాలకులు అభివృద్ధినివిస్మరించి..

# అవినీతిని ఆదరించారు

**మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి కూడా గడచిన ఐదేళ్లలో చిన్న గుంత కూడా పూడ్చించలేదు.**

**పనులు చేయని వైసీపీని పట్టుకు వేలాడేవారు ఇప్పటికైనా కూటమిప్రభుత్వ మంచిని గమనించాలి.**

**రోడ్ల నిర్మాణంలో చంద్రబాబుకు జాతీయస్థాయిలో మంచిపేరు**

**రూ.60 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లు..**

**రూ.44 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభించిన ప్రత్తిపాటి.**

**రూ. 2.23 కోట్ల సీ.ఆర్.డీ.ఏ నిధులతో చేపట్టిన లింగారావుపాలెం**

**-యడ్లపాడు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 23 : యడ్లపాడు : నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణంలో చంద్రబాబు నాయకత్వానికి జాతీయస్థాయిలో మంచి పేరుందని, ప్రజలకుఅత్యవసరమైన రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పన పనుల్లో కూటమిప్రభుత్వం రాజీ పడబోదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.యడ్లపాడు మండల కేంద్రంలో రూ.60 లక్షలతో నిర్మించిన నూతన సీసీరోడ్లు, డ్రైన్లు, రూ.44 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభించిన ప్రత్తిపాటి.. రూ.2.23 కోట్లతో చేపట్టిన లింగారావుపాలెం-యడ్లపాడు బీటీరోడ్డునిర్మాణానికిశంకుస్థాపన చేసి, మైదవోలు గ్రామ మంచినీటిచెరువులో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రావిటీపైప్ లైన్‌ప్రారంభించారు. పనిచేయని వారిని పట్టుకొని వేలాడేవారు .. కూటమిప్రభుత్వ అభివృద్ధిపై ఆలోచించుకోవాలి.గత ప్రభుత్వం రాష్ట్రాన్నిఅప్పులపాలు చేసి, మొత్తం ఖజానా లూఠీ చేసినా కూడా కూటమిప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, యుద్ధప్రాతి పదికన పనులుపూర్తిచేయించారని ప్రత్తిపాటి చెప్పారు.గతప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి మంత్రిగా పనిచేసిన వారు యడ్లపాడుమండలంలో ఏనాడూ ఒక్క రోడ్డుపై చిన్న గుంతను కూడా పూడ్చలేదని, అంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో టెండర్లు పిలిచిన ఫిరంగిపురం-లింగారావు పాలెం రోడ్డు పనుల్ని కూడా పూర్తిచేయలేదన్నారు. ఐదేళ్లలో పనులు చేయని వైసీపీని, ఆ పార్టీ నాయకుల్ని పట్టుకొనివేలాడేవారు పనిచేసేవారిపై నమ్మకం ఉంచాలని, కూటమిప్రభుత్వం చేస్తున్న మంచిపై ఆలోచించాలని ప్రత్తిపాటిసూచించారు. 17 నెలల పాలనలో అధికారులసాయంతో అన్ని మండలాల్లో రోడ్లనిర్మాణం ప్రారంభించి, చాలావరకు పూర్తిచేయడం జరిగిందన్నారు. యడ్లపాడు మండల కేంద్రానికి అన్ని గ్రామాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టామన్న ప్రత్తిపాటి.. బోయపాలెం %-% చెంగిజ్ ఖాన్ పేట మధ్య ఇప్పటికే రోడ్డు పూర్తైందని, యడ్లపాడు-ఉన్నవ మధ్య రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా కనీసం గ్రామాల రోడ్లపై కూడా తట్ట మట్టి వేయలేదని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు గ్రామస్తులంతా ఐక్యంగా ఒకతాటిపై నిలిచి అభివృద్ధికి సహకరించడాన్ని ప్రత్తిపాటి ప్రశంసించారు. యడ్లపాడులోని తహసీల్దార్కార్యాలయం నుంచి నేషనల్ హైవేవరకు ఉన్న రోడ్డు విస్తరణ పూర్తయిందని, దానిపక్కనే డ్రైన్ల నిర్మాణ పనుల్ని నేడుప్రారంభించామన్న ప్రత్తిపాటి.. ప్రజల సౌకర్యానికి ఇబ్బంది కలిగిస్తూ, కొందరు రోడ్లనుఆక్రమించడం సరికాదని సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మద్దూరి వీర రెడ్డి, జిల్లా కార్యదర్శి పోపురి వెంకయ్య, కుర్రా రత్తయ్య, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, ముద్దన నాగేశ్వరరావు, రామారావు, వేంకట రత్తయ్య, పోపురి రాఘవయ్య, నక్కా పోతురాజు, నక్కా కోటేశ్వరరావు, తోకల రాజేష్, సాధినేని సుధీర్, మురకుట్ల శ్రీధర్ కుమార్, కనపర్తి లక్ష్మీ ప్రసాద్, కక్కెర నాగేశ్వరరావు , కట్టా శ్రీహరి రావు, ఎమ్మార్వో విజయ శ్రీ, ఎంపీడీవో హేమలత, సిఆర్డిఏ ఏఈ , అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా 50వ

## మహాసభలను జయప్రదం చేయండి-ఎస్ఎఫ్ఐ..



పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 23.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా బ్రాడీపేట ఉన్న ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కార్యాలయంలో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. కిరణ్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 50వ మహాసభలు గుంటూరు నగరంలో నవంబర్ 30 తేదీ జరుగుతుంది. దీనిలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొంటారు. విద్యారంగ సమస్యలపై మరియు విద్యారంగా అభివృద్ధి కోసం పలు విషయాలు మాట్లాడుకోవడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నెర కావస్తున్నా నేటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదని బకాయిలు ఉన్న ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని మెస్ ఛార్జీలు పెంచాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన శాఖ మినహా అన్ని శాఖల పనులు చేస్తున్నారని విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని యువగళం పాదయాత్రలో తను ఇచ్చిన హామీలు కోసం ఆలోచించడం లేదని అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని జూనియర్ డిగ్రీ కళాశాల కళాశాలల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మెడికల్ కాలేజీల సీట్ల అమ్మకానికి వ్యతిరేకించి నేడు అధికారంలోకి వచ్చాక అవే మెడికల్ కాలేజీలను 100% ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా అమ్మడాన్ని వ్యతిరేకించారు. ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను కోరుతున్నామము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ సమీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ దాసరి,సౌమ్య, నగర ఉపాధ్యక్షులు సుర్జిత్, నవీన్, నగర సహాయ కార్యదర్శి రాజ్, వెంకీ, కమిటీ సభ్యులు గోపి, జిష్ణు, లోకేష్, నశీర్, ఫర్హాన్ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నా

## జగ్గాపురం గ్రామంలో ఆటో బ్యాటరీల దొంగల కలకలం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 23 : ఎడ్లపాడు: పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గాపురం గ్రామంలో ఆటో బ్యాటరీల దొంగతనం కలకలం రేపింది. గ్రామంలోని పలువురు ఆటో డ్రైవర్లుఉపయోగించే వాహనాల నుంచి బ్యాటరీలను ఎత్తుకెళ్లిన ఈ సంఘటన శుక్రవారం రాత్రి 10.15 గంటల నుంచి శనివారం ఉదయం 6.00 గంటల మధ్య చోటుచేసుకుంది.పొపురి వంశీ అనే వ్యక్తి జగ్గాపురం గ్రామానికి చెందిన తనతో పాటు గ్రామానికి చెందిన గొట్టిపాటి రామారావు, యలమంద కృష్ణ, బండ్ల రామ్‌కుమార్, బండ్ల కొండలు, మేకల వెంకటేశ్వర్లు, బిండెల బాషా, షేక్ షబ్బర్ ల ఆటోల నుంచి మొత్తం 8 బ్యాటరీలుదొంగతనానికి గురయ్యాయని పోలీసులకుఫిర్యాదు చేశాడు. ఈ బ్యాటరీల విలువ దాదాపు రూ.60,000గా అంచనా వేసినట్లు సమాచారం.ఈ ఘటనపై బాధితుడు ఎడ్లపాడుపోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరా ఫుటేజీలతో పాటు ఇతర కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# పోలీసు స్టేషన్‌లో దొంగలుపడ్డారు..

**జంట హత్యల కేసులో నిందితుల వాహనం టైర్లు మాయం-పోలీస్‌స్టేషన్‌లో స్కార్పియో వాహనం**



వెల్దుర్తి, : మండలంలో సంచలనం సృష్టించిన జంటహత్యల కేసులో నిందితులు ఉపయెగించిన స్కార్పియో వాహనం టైర్లు పోలీసుస్టేషన్‌లో మాయమయ్యాయి. ఐదునెలల క్రితం మండలంలోని గుండ్లపాడుకి చెందిన ఇద్దరు తెదేపా కార్యకర్తలు మాచర్లనుంచి గుండ్లపాడు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన మరికొంతమంది స్కార్పియో వాహనంతో ఢీకొట్టి హత్యచేశారు. ఆ హత్యకేసులో నిందితులు వాడిన కీలకమైన స్కార్పియో వాహనాన్ని పోలీసులు వెల్దుర్తి స్టేషన్‌కి తరలించారు. ఇటీవల ఆవాహనం టైర్లు మాయమవడం చర్చనీయాంశమైంది. ఈ పనిచేసింది ఇంటి దొంగల పనేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు విచారిస్తే స్టేషన్‌లో ఇంటిదొంగల వ్యవహారం బయటపడుతుంది.

# మాయాబజారులో సీసీ డ్రెయిన్ నిర్మాణాలను పరిశీలించిన..ఎమ్మెల్యే నసీర్..





పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 23.అభివృద్ధి పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు పాటించాలని, పనులు వేగవంతంగా నిర్వహించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం స్థానిక మాయాబజారులోని జీటీ రోడ్డులో నిర్మాణంలో ఉన్న సీసీ డ్రెయిన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎంత వరకు పనులు పూర్తయ్యాయి ? ఎప్పటిలోగా పూర్తి చేయాలి ? ఎంత మేర మెటీరియల్ వినియోగిస్తున్నారు ? ఎంత క్వాలిటీ పాటిస్తున్నారు ? వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ వర్షాలు కురిస్తే మాయాజజారు జీటీ రోడ్డులో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని, ఇప్పుడు సీసీ డ్రెయిన్ నిర్మాణం పూర్తయితే ఆ సమస్య ఉండబోదని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, ఎక్కడా రాజీ లేకుండా చూస్తున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ కాలనీకి వెళ్లినా, ఏ ప్రాంతంలో అడుగు పెట్టినా మురుగు రోడ్లపైనే కనిపించేదని పేర్కొన్నారు. రోడ్లన్నీ గుంతలు తేలి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉండేవని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని, మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, నిర్దిష్ట సమయంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు

### పల్నాటి ఉత్సవాలలో


## కీలక ఘట్టం లంకన్న ఓరుగు

**లంకన్నకు ప్రాణప్రతిష్ట చేసిన పీఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశ**



పెన్ పవర్ కారంపూడి నవంబర్ 23:- -పల్నాటి ఉత్సవాలలో చివరిరోజు కల్లిపాడు కార్యక్రమంలో లంకన్న ఓరుగు కార్యక్రమం జరుగుతుంది. వీరుల దేవాలయం ప్రాంగణంలో లంకన్న కార్యక్రమం ఎంతో రసవత్తరంగా జరుగుతుంది. కల్లిపాడు రోజు ఉదయాన్నే పూజారులు, ఆచారులు లంకన్నను ప్రాణం లేని వ్యక్తిగా ఒకరిని తయారు చేసి ఆలయం ప్రాంగణంలోని లంకన్న ఓరుగు స్థలంలో ఒక చోట పడుకోపెట్టి విద్యావంతులు, ఆచరవంతులు లంకన్న ఓరుగు కథ చెప్పేదరు. ముందుగా గ్రామోత్సవం నిర్వహించి అంకాళమ్మ తల్లి , చెన్నకేశవస్వామి దేవాలయంలో కొణతలు పూజలు నిర్వహించి పీఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ ఇంటి వద్దకు వెళ్లి పీఠాధిపతిని వెంట తీసుకొని లంకన్న ఓరుగు వద్దకు వెళ్లి పీఠాధిపతి వచ్చి లంకన్నకు తీర్థం ఇచ్చి ప్రాణప్రతిష్ట చేస్తారు. ఈ సమయంలో " గోవిందా గోవిందా " జై చెన్నకేశవ నినాదాలతో వీరుల దేవాలయం ప్రాంతం మారుమోగిపోతుంది. మరోవైపు ఆచరవంతులు కట్టిసాము చేపట్టి శంకుతీర్ధ మండపంలో ఉన్న పీఠాధిపతి వద్దకు వచ్చి తీర్థం తీసుకొని వెళ్తారు. దీనితో లంకన్న ఓరుగు కార్యక్రమం ముగుస్తుంది. ఈ లంకన్న ఓరుగు కార్యక్రమంలో ఇప్పటికి లంకన్న వంశీకులు పాల్గొంటారు.

## రాజధాని గ్రామాలకు మహర్దశ



తుళ్లూరు, : అమరావతి నిర్మాణంలో భాగంగా ఉన్న రాజధాని గ్రామాలకు మహర్దశ పట్టింది. 29 రాజధాని గ్రామాల పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.904 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. అమరావతితో సమాంతరంగా రాజధాని గ్రామాల్లో ఆధునిక వసతులు కల్పించడానికి పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేసింది. జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఏడీసీఎల్ అధికారులు తెలిపారు.తీరనున్న వెతలు... కృష్ణానది నుంచి ఫిల్టర్ చేసిన తాగు నీటిని గ్రామాలకు అందించే ఏర్పాటు చేయనున్నారు. ఐనవోలు, నేలపాడు, శాఖమూరు, అనంతవరం, నెక్కల్లు, మందడం వంటి గ్రామాల్లో తాగు నీటి కష్టాలు తొలగనున్నాయి. హరిశ్చంద్రపురంలోని రక్షిత తాగు నీటి పథకం ఏర్పాటు చేస్తారు. బోరుపాలెం, వెంకటపాలెం, అనంతవరం, నెక్కల్లు, రాయపూడి, ఐనవోలు, బోరుపాలెం గ్రామాల్లో ముంపు సమస్యకు డ్రెయిన్ల నిర్మాణంతో పరిష్కారం లభించనుంది తుళ్లూరు మండల గ్రామాల్లో మురుగు నీటిని శుద్ధి చేసి అమరావతి నగరంలోని రహదారుల వెంట నిర్మిస్తున్న మురుగు నీటి వ్యవస్థకు అనుసంధానం చేయనున్నారు సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. 2014-19లో కొన్నిచోట్ల సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. వాటిని మినహాయించి మిగతా చోట్ల నిర్మిస్తారు. భూగర్భ మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందికేటాయింపు (రూ.కోట్లలో) ఇలా..తాగునీటికి : 64.35రహదారులకు : 339.04మురుగుశుద్ధి ప్లాంట్లు : 110.72వీధి దీపాలు : 12.25ఏడేళ్లపాటు ఈ ప్రాజెక్టుల నికలిపి మొత్తం రూ.904 కోట్లు ఖర్చు చేయనున్నారు.

## ధాన్యం రైతు గుండెల్లో దడ



బాపట్ల : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారి ఈ నెల 24 నుంచి వర్షాలు కురుస్తాయన్న విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలతో కృష్ణా పశ్చిమ డెల్టా రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. యంత్రాల ద్వారా నూర్పిడి చేస్తున్న ధాన్యంలో తేమ శాతం 22కు పైగా ఉంటోంది. రైతుసేవా కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలంటే తేమ శాతం 17 లోపు ఉండాలి. వర్షాలు కురిసి ధాన్యం తడిస్తే రంగు మారి మొలకలు వచ్చి పూర్తిగా నష్టపోతామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో 2.92 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఖరీఫ్ ధాన్యం మార్కెట్లోకి వస్తోంది. ప్రస్తుతం వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో ధాన్యం నూర్పిడి చేస్తున్నారు. నెలాఖరుకు బాపట్ల నియోజకవర్గంలోనూ ప్రారంభమవుతాయి. మూడేళు్లగా పంట చేతికి అందివచ్చే సమయంలో భారీవర్షాలు కురిసి ధాన్యం తడిసి దెబ్బతిన్నారు. రంగు మారిన 75 కిలోల బస్తా ధాన్యాన్ని రూ.వెయ్యి నుంచి రూ.1200కు విక్రయించి సాగుదారులు ఎకరాకు రూ.15 నుంచి 20 వేల వరకు ఆదాయం కోల్పోయి అప్పుల పాలయ్యారు. గత నెలలో వచ్చిన మొంథా తుపానుతో 32 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 2.5 లక్షల ఎకరాల్లో పంట తుపాను ముప్పు నుంచి తప్పించుకోవడంతో కొంతమంది రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఆ ఆనందం ఎక్కువ రోజులు నిలవలేదు. ఈ నెల 27 నుంచి డిసెంబరు 2 వరకు వర్షాల ముప్పు ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. టార్పాలిన్ పట్టలు కప్పితే ధాన్యం వర్షానికి తడిసి పాడైపోకుండా కాపాడుకోవటానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం జిల్లాలో రైతులకు అవసరమైన టార్పాలిన్ పట్టలు అందుబాటులో లేవు. వీటిని తక్షణమే తెప్పించి ఆర్ఎస్‌కేల్లో అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. జేసీ భావన మాట్లాడుతూ గతేడాది కొనుగోలు చేసిన 500 టార్పాలిన్ పట్టలు రైతు సేవా కేంద్రాలకు తెప్పిస్తామన్నారు. మూడ్రోజుల్లో 1100 పట్టలు కొనుగోలు చేస్తున్నామన్నారు. నెలాఖరుకు మరో వెయ్యి సేకరించి మొత్తం 2500 పట్టలు అందుబాటులోకి తెచ్చి సాగుదారులకు అందజేస్తామని చెప్పారు.

# 'ఉపాధి' కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి



కారంచేడు, : ఉపాధిహామీ పథకం కింద కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి చేసినట్లు డ్వామా పీడీ ఎ.విజయలక్ష్మి తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్‌నకు సంబంధించి ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈకేవైసీ చేసే సమయంలో గ్రామంలో లేని, మరణించిన వారి జాబ్‌కార్డులు రద్దు చేశామని, కొత్త జాబ్‌కార్డులు కోరిన వారికి మంజూరు చేసేందుకు ఈ సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉపాధి హామీ కింద చేపట్టిన కోనేరు పనులను ఆమె పరిశీలించారు. ఎంపీడీవో కె.నేతాజీ, ఏపీవో జె.లక్ష్మి, సర్పంచి బి.శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ పై దుష్ప్రచారం... పాక్ ను గట్టిగా తగులుకున్న ఫ్రెంచ్ నేవీ!

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే), పాకిస్థాన్ లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసింది. దానికి కొనసాగింపుగా పాక్ సైన్యం చేసిన పనికి గట్టిగా సమాధానం చెప్పి, ఇస్లామాబాద్ ను టచ్ చేసి వణికించింది. తర్వాత సీజ్ ఫైర్ కోసం రిక్వస్ట్ పెట్టుకుంది.దీంతో... భారత్ అంగీకరించింది.. మూడో వ్యక్తి / దేశం ప్రమేయం లేకుండా ఇరు దేశాల మధ్య సీజ్ ఫైర్ అగ్రిమెంట్ జరిగింది. వాస్తవం ఇలా ఉంటే... సీజ్ ఫైర్ తర్వాత పాక్ అధికారులు, మంత్రుల నుంచి మాత్రం విభిన్నమైన స్టేట్ మెంట్లు రావడం మొదలయ్యాయి. భారత్ తో జరిగిన ఘర్షణల్లో తమదే ఆధిపత్యమని.. భారత్ యుద్ధ విమానాలకు తాము కూల్చేశామని చెప్పుకుంది.అయితే.. పాకిస్థాన్ చేసిన ఈ ఆత్మవంచన స్టేట్ మెంట్స్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇక ఈ తరహా విమర్శలను భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఫ్రెంచ్ నేవీ అధికారి కూడా తమ గొప్పతనాన్ని ధృవీకరించారంటూ పాక్ మీడియా కథనాలు వండి వడ్డించింది! దీంతో... ఆ తప్పుడు కథనాలపై తాజాగా ఫ్రెంచ్ నేవీ స్పందించి, గట్టిగా తగులుకుంది.అవును... భారత్ – పాక్ మధ్య ఈ ఏడాది మే నెలలో జరిగిన సంఘర్షణ, రాఫెల్ జెట్ల నష్టం సమయంలో భారత్ పై పాకిస్థాన్ వైమానిక ఆధిపత్యాన్ని కనబరించిందని.. ఈ విషయాన్ని ఫ్రెంచ్ కమాండర్ సైతం ధృవీకరించారంటూ పాకిస్థాన్ మీడియా కథనాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో తాజాగా పాక్ మీడియా వాదనలను ఫ్రెంచ్ నేవీ ఆదివారం తీవ్రంగా ఖండించింది.ఆపరేషన్ సిందూర్ సమయంలో ఫ్రెంచ్ కమాండర్ కెప్టెన్ జాక్విస్ లానే వైమానిక దాడిలో పాకిస్థాన్ ఆధిపత్యాన్ని ధృవీకరించారని పాకిస్థాన్ జియో టీవీ ఒక కథనాన్ని ప్రచురించింది. ఇందులో భాగంగా... పాకిస్థాన్ వైమానికి దళం మెరుగ్గా సిద్ధంగా ఉందని పేర్కొంది. దీనిపై తాజాగా స్పందించిన ఫ్రెంచ్ నావికాదళం.. దాన్ని "నకిలీ వార్తలు" అని పేర్కొంది.పాక్ మీడియా కథనాన్ని తోసిపుచ్చుతూ... ఈ ప్రకటనలు కెప్టెన్ లానేకి ఆపాదించబడ్డాయని.. అతను ఏ విధమైన ప్రచురణకు తన సమ్మతిని ఎప్పుడూ తెలుపలేదని.. ఆ వ్యాసంలో విస్తృతమైన తప్పుడు సమాచారం ఉందని పేర్కొంది. దీంతో.. అంతర్జాతీయ స్థాయిలో భారత్ పై బురదజల్లే ప్రయత్నంలో మరోసారి పాక్ ఎదవ అయిపోందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

**స్పందించిన బీజేపీ నేత అమిత్ మాల్వియా!:**

ఈ పరిణామంపై బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా స్పందించారు. ఇందులో భాగంగా... పాకిస్థాన్ తప్పుడు సమాచార యంత్రాంగం పనితీరు మరోసారి బహిర్గతమైందని.. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాఫెల్ నష్టాల గురించి కల్పిత కథనాలు పాకిస్థాన్ ప్రచారంలో ఒక భాగంగా మారాయని అన్నారు. అధికారిక సంస్థలు వారి ప్రచారాన్ని తిప్పికొట్టడం ప్రారంభించినప్పుడు.. పాక్ తప్పుడు సమాచార టీమ్ ఎంత నిరాశకు గురైందో తెలుస్తోంది అని అన్నారు.

**రాఫెల్ పై పాక్ అక్కసు... దెబ్బ అలాంటిది మరి!:**

భారతదేశ వైమానిక పోరాట సామర్థ్యానికి రాఫెల్ కేంద్రంగా ఉన్న సంగతి తెలిసిందే. ఫ్రాన్స్ కు చెందిన డస్సాల్ ఏవియేషన్ తయారు చేసిన ఈ విమానాలకు భారత్ కొనుగోలు చేసినప్పటి నుంచీ పాక్ తరచూ తప్పుడు ప్రచారాన్ని చేస్తూనే ఉంది. ఇందులో భాగంగా ఇటీవల పాక్ – భారత్ ఘర్షణల్లో రాఫెల్ విమానాలను చైనా తయారు చేసిన వ్యవస్థలను ఉపయోగించి తాము కూల్చేశామని పాక్ చెప్పుకుంటూ ఆత్మవంచన చేసుకొంటుంది.

# హైదరాబాద్ లో తీవ్ర విషాదం... ఫ్యామిలీ మొత్తం ఆత్మహత్య!




బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

కుటుంబంలో ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి ఉన్నపలంగా దూరం అయితే, ఆ విషాదాన్ని జీర్ణించుకుని బయటకు రావడం కచ్చితంగా కష్టమైన పనే! అలా అని అసాధ్యం కాదని అంటారు! ఈ క్రమంలో.. తన కుటుంబంలో ఓ వ్యక్తి చనిపోయిందనే బెంగలో, బాధలో, ఆవేదనలో ఆ కుటుంబంలోని మిగిలిన ముగ్గురు సభ్యులు ఆత్మహత్య చేసుకొన్న ఘటన హైదరాబాద్ లో చోటు చేసుకుంది!అవును... హైదరాబాద్ లో ఓ హృదయవిదారక ఘటన చోటు చేసుకొంది. ఇందులో భాగంగా... అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు (తల్లి, తండ్రి, ఇద్దరు కుమార్తెలు) ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇందులో సుమారు 5 నెలల క్రితం ఆ ఇంటి పెద్ద కుమార్తె ఆత్మహత్య చేసుకోగా.. రెండు రోజుల క్రితం మిగిలిన కుటుంబ సభ్యులు ముగ్గురూ బలవన్మరణానికి పాల్పడినట్లు తెలుస్తోంది.వివరాల్లోకి వెళ్తే... ఎల్ఐసీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసే శ్రీనివాస్ (45)కు భార్య విజయలక్ష్మి (42), ఇద్దరు కుమార్తెలు కావ్య, శ్రావ్య (15) ఉన్నారు. వీరిలో ఇటీవల, సుమారు ఐదు నెలల క్రితం పెద్దకుమార్తె కావ్య ఆత్మహత్య చేసుకుంది. దీంతో.. రాంనగర్ లోని ఆ ఇంటిని ఖాళీ చేసి, సుమారు నెలన్నర క్రితం బాగ్ అంబర్ పేట, రామకృష్ణానగర్ లోని ఓ ఇంట్లో అద్దెకు దిగింది ఆ కుటుంబం. అప్పటి నుంచీ అక్కడే ఉంటున్నారు.అయితే... తమ కుమార్తె మరణాన్ని తల్లితండ్రులు, తన అక్క ఆత్మహత్యను చెల్లి ఏమాత్రం జీర్ణించుకోలేక పోయినట్లున్నారని తెలుస్తోంది. అందుకు కారణం... వారు ఇక్కడకు షిఫ్ట్ అయినప్పటి నుంచీ ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడేవారు కాదంట. ఆఖరికి బంధువులకు సైతం దూరంగా ఉంటూ, ఆ బాధలోనే బ్రతుకుతున్నాట్లున్నారని అంటున్నారు. ఈ క్రమంలో.. శనివారం సాయంత్రం శ్రీనివాస్ అక్క, వారిని చూడటానికి బాగ్ అంబర్ పేటకు వచ్చారు!ఈ సమయంలో ఇంట్లో వారిని ఎంత పిలిచినా పలకకపోవడంతో పాటు, ఇంట్లో నుంచి దుర్వాసన రావడం గమనించిన శ్రీనివాస్ సోదరి.. అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో... పోలీసులు ఆ ఇంటివద్దకు చేరుకుని, తలుపులు తెరిచారు. ఈ క్రమంలో... ఇంట్లో శ్రీనివాస్, ఆయన భార్య విజయలక్ష్మితో పాటు వారి చిన్న కుమార్తె శ్రావ్య చీరలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించారు!ఇందులో... ప్రధాన ద్వారం వెంటిలేటర్ కు శ్రీనివాస్.. గదిలో కిటికీ ఇనుప చువ్వలకు విజయలక్ష్మి, శ్రావ్య ఉరేసుకుని కనిపించారు. అయితే.. వీరు ఉరేసుకుని ఇప్పటికే రెండు రోజులు దాటి ఉంటుందని, అందుకే మృతదేహాలు కుళ్లిన స్థితిలో ఉన్నాయని అంటున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఇక్కడ మరో కీలకమైన విషయం ఏమిటంటే... ఎవరితోనూ పెద్దగా మాట్లాడని ఆ కుటుంబ సభ్యులు... స్థానికులతో ఒక విషయం మాత్రం ఎప్పుడూ చెబుతుండేవారని అంటున్నారు. ఇందులో భాగంగా... తమను పదే పదే దేవుడు పిలుస్తున్నాడని వారు చెప్పేవారని స్థానికులు చెబుతున్నారు! ఈ నేపథ్యంలో.. పలు కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు!

# యనమలకు ఆ పదవి టీడీపీ రిజర్వ్ చేసిందా ?

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ ,
విజయవాడ,7702262666



యనమల రామక్రిష్ణుడు న్యాయవాదిగా ఉంటూ రాజకీయ నేతగా టర్న్ అయ్యారు. యువకుడిగా ఉన్న కాలంలోనే అన్న నందమూరి తారక రామారావు పిలుపు అందుకుని రాజకీయ అరంగేట్రం చేశారు 1983లో తొలిసారి తుని నుంచి గెలిచిన యనమల క్షత్రియ కోటలో పాగా వేశారు. ఆ తరువాత ఆరు సార్లు ఆయన వరసగా గెలిచారు. మంత్రిగా కీలక శాఖలతో పాటు స్పీకర్ గానూ పనిచేశారు. ఎమ్మెల్సీగా రెండు పర్యాయాలు అంటే పన్నెండేళ్ళ పాటు ఆయన పెద్దల సభలో ఉన్నారు. అయితే ఈ ఏడాది మార్చి 30తో ఆయన ఎమ్మెల్సీ పదవికి రిటైర్మెంట్ ఇచ్చేశారు. అయితే యనమల మదిలో ఇంకా ఒక కోరిక ఉందని అంటున్నారు. అదే రాజ్యసభ సీటు అని చెబుతున్నారు.

**ఎప్పటికైనా అంటూ :**

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన నాయకులతో యనమల మాట్లాడుతూ తనకు రాజ్యసభకు వెళ్ళాలని ఉందని కోరికను చెప్పారని అంటున్నారు. ఆ ఆశ తనకు ఇంకా ఉందని ఆయన అనడమూ విశేషంగా చెబుతున్నారు. అంతే కాదు ఆయన తాజాగా మాట్లాడుతూ ప్రైవేట్ వైద్య కళాశాలల విషయంలో వైసీపీ చేస్తున్న ఆందోళనలను లైట్ గా తీసుకోరాదని అధికార పార్టీకి సూచించారు. క్షేత్ర స్థాయికి వైసీపీ ఆందోళనలు చేరుకుంటున్నాయని యనమల చెప్పడమూ ఇక్కడ విశేషం. వైసీపీలో కసి ఉందని ఆయన అన్న మాటలూ టీడీపీ పెద్దల దాకా వెళ్ళింది అని అంటున్నారు మరి ఆయన ఎందుకు ఈ కామెంట్స్ చేశారు ఏ సందర్భంలో చేశారు. ఆయన ఇచ్చిన సంకేతాల వెనక సందేశాలు ఏమై ఉంటాయన్న దాని మీద కూడా చర్చ సాగుతోంది.

**పార్టీ పెద్దల చర్చ :**

ఇదిలా ఉంటే మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పెద్దల మధ్య యనమల తాజాగా వ్యాఖ్యల మీద చర్చ జరిగింది అని అంటున్నారు. యనమల రాజ్యసభ పదవి కోరుకున్నారని అయితే ఆయన వెయిటింగ్ లిస్ట్ లో ఉన్నారని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించారుట. ఆయనకు ఒక మంచి పోస్టునే పార్టీ రిజర్వ్ చేసి ఉంచిందని కూడా చెబుతున్నారు. అయితే ఇదే చర్చలో మరో సీనియర్ నేత అయితే యనమల స్థాయికి తూగే పదవులు అయితే ప్రస్తుతం పార్టీలో లేవని అందువల్ల ఆయనకు అవకాశం దక్కాలీ అంటే కొంత సమయం పడుతుందని వ్యాఖ్యానించారు అని అంటున్నారు

**పార్టీలో పెద్ద పీట :**

ఇంకో వైపు చూస్తే స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి, కాబట్టి పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్ గా ఉన్న యనమలకు పార్టీ పదవి ఒకటి రెడీ గా ఉందని ఆయనకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు అని కూడా చెప్పారని టాక్ నడుస్తోంది. అయితే యనమల ఈ మధ్య దాకా మౌనంగానే ఉన్నారు, ఇపుడు వైసీపీని లైట్ తీసుకోవద్దు అని చేస్తున్న హెచ్చరికలు కానీ అలాగే ఏపీ ఆర్థిక పరిస్థితి మీద అయన కామెంట్స్ కానీ టీడీపీ హైకమాండ్ ని తాకేలాగానే ఉన్నాయని అంటున్నారు.

**యనమల యత్నాలు :**

ఇవన్నీ పక్కన పెడితే యనమల ప్రయత్నాలు అయితే గట్టిగానే చేసుకుంటున్నారు అని అంటున్నారు. మరో ఆరేడు నెలలలో రాజ్యసభకు నాలుగు ఖాళీలు వస్తున్నాయి. అందులో ఒకదానిని కోరేందుకు యనమల చూస్తున్నారు అని అంటున్నారు. నిజానికి యనమల కోరిక ఈనాటిది కాదు, 2012లోనే ఆయన రాజ్యసభ తీసుకోవాలని అనుకున్నారు. అది కుదరలేదు, ఆ తరువాత 2016లో మరోసారి అడిగినట్లుగా ప్రచారం సాగింది. ఇక 2019 తరువాత టీడీపీకి ఎమ్మెల్యేలు పెద్దగా లేకపోవడంతో యనమల ఆగారు, 2024లో ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చింది ఇప్పటికి నాలుగు రాజ్యసభ మెంబర్స్ ని ఏపీ నుంచి పంపిస్తే టీడీపీ రెండు బీజేపీ రెండూ తీసుకున్నాయి. మరి 2026లో ఏమి జరుగుతుందో తెలియదు కానీ యనమల ఇప్పటి నుంచే ట్రయల్స్ స్టార్ట్ చేశారు అని అంటున్నారు.

# మీ దగ్గర ఓట్లు ఉంటే నా దగ్గర నిధులున్నాయ్.. అజిత్ పవార్ సంచలనం




బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ ,
విజయవాడ,7702262666

మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వం కొలువు తీరి ఉన్న సంగతి తెలిసిందే. ఆర్థిక మంత్రిగా ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ వ్యవహరిస్తున్నారు. తాజాగా ఆ రాష్ట్రంలోని బారామతి జిల్లా మాలెగావ్ నగర పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయి. మహారాష్ట్రలోని నగర పంచాయితీలకు ఎన్నికలు డిసెంబరు 2న జరుగుతున్న నేపథ్యంలో పార్టీలు ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాయి. తాజాగా రాష్ట్ర ఆర్థిక మంత్రి కం ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రచారానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తమ పార్టీకి చెందిన ఎన్సీపీ అభ్యర్థులు పద్దెనిమిది మంది ఉన్నారని.. వారిని ఎన్నుకుంటే నిధుల కొరత అనేది ఉందని.. మొత్తం పద్దెనిమిది మందినీ ఎన్నుకుంటే తాను ఇచ్చిన ఎన్నికల హామీలన్నింటిని నెరవేరుస్తానని.. అదే సమయంలో తమ అభ్యర్థుల్ని తిరస్కరించే పక్షంలో తాను నిధులు ఇవ్వనని ఓపెన్ గా చెప్పేశారు."మీ వద్ద ఓట్లు ఉంటే.. నా దగ్గర నిధులు ఉన్నాయి" అంటూ ఓటర్లకు వార్నింగ్ ఇచ్చిన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది. అజిత్ పవార్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోక్లిప్ వైరల్ గా మారింది. ఈ తీరును విపక్షాలు మండిపడుతున్నాయి. చివరకు సంకీర్ణ ప్రభుత్వంలో మిత్రపక్షం సైతం ఈ వ్యాఖ్యల్ని తప్పు పడుతున్నాయి. ఉద్ధవ్ వర్గానికి శివసేనకు చెందిన నేత అంబదాస్ స్పందిస్తూ.. పవార్ తీరును తప్పు పట్టారు. నిధులు అజిత్ పవార్ ఇంటి నుంచి రావని.. సామాన్యులు చెల్లించే పన్నుల నుంచి వస్తాయన్న విషయాన్ని మర్చిపోకూడదంటూ.. "పవార్ లాంటి నాయకుడు ఓటర్లను బెదిరిస్తుంటే.. ఎన్నికల కమిషన్ ఏం చేస్తోంది" అని ప్రశ్నించారు. ఓటర్ల మనసు దోచుకోవటానికి బదులుగా.. ఓపెన్ గా వార్నింగ్ ఇస్తున్న అజిత్ పవార్ లాంటి నేతలపై ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# పార్టీ పెడతా...జగన్ కి విజయసాయిరెడ్డి షాక్

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ ,
విజయవాడ,7702262666



విజయసాయిరెడ్డిని ఇపుడు మాజీ ఎంపీ మాత్రమే కాదు మాజీ వైసీపీ నేతగా కూడా కాదు, మాజీ రాజకీయ నేతగా ప్రస్తావించాలేమో. ఆయన తానుగానే చెప్పుకున్నట్లుగా ప్రస్తుతం ఒక రైతు మాత్రమే. ఆయన అలా అన్నా విజయసాయిరెడ్డి రాజకీయం ఆయన డైనమిక్ నేచర్ చూసిన వారు ఆయన ఏమి మాట్లాడినా పొలిటికల్ యాంగిల్ చూస్తారు, హైలెట్ కూడా చేస్తారు. ఇదిలా ఉంటే ఉత్తరాంధ్ర జిల్లా పర్యటనకు విజయసాయిరెడ్డి వచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో రెడ్డిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మీద ఆయన కోటరీ మీద విజయసాయి రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. అంతే కాదు జగన్ కే ఒక సవాల్ అన్నట్లుగా అవసరం అయితే తాను పార్టీని పెడతాను అని కూడా ఆయన సంచలన ప్రకటన చేశారు.

**జగన్ ఇది వినాలి :**

వైఎస్ జగన్ చుట్టూ నిబద్ధత లేని వారే ఉన్నారని వారంతా ఒక కోటరీగా ఏర్పడ్డారని వారి మాటలనే జగన్ వింటున్నారు అని విజయసాయిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ముఖ్యంగా తన విషయంలో జగన్ కోటరీ ఆయనను పూర్తిగా డైవర్ట్ చేస్తోంది అని విజయసాయిరెడ్డి ఫైర్ అయ్యారు. జగన్ అలాంటి మాటలు వినరాదని, ఆయన అన్నీ ఆలోంచిచాలని విజయసాయిరెడ్డి హితవు చెప్పారు. అంటే ఒకనాటి జగన్ సహచరుడిగా విజయసాయిరెడ్డి ఆయన మంచి మాటలను వినాలని గట్టిగా కోరుకున్నారు అన్న మాట.

**ఏ పార్టీలో లేను :**

తన ప్రస్తుత జీవితం పూర్తిగా రైతుగానే అని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరే ప్రయత్నం చేయలేదని అన్నారు. అంతే కాదు తనకు ఏ పార్టీ నుంచి పిలుపు రాలేదని కూడా ఆయన చెప్పారు. అయితే తన మీద చాలా ఒత్తిళ్ళు వచ్చాయని ఆయన చెప్పడం విశేషం. మరి ఏ వైపు నుంచి వచ్చాయన్నది ఆయన బయట పెట్టలేదు, కానీ తాను దేనికీ లొంగలేదని ఆయన చెప్పుకున్నారు. ఇక తాను తలచుకుంటే ఒక రాజకీయ పార్టీని స్థాపిస్తారు అని ఆయన ప్రకటించారు. ప్రస్తుతానికి అయితే రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన ఏదీ లేదని కానీ తాను అవసరం అయితే పెట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ఆ విషయంలో తాను వెనకాడే ప్రసక్తి కూడా లేదని ఆయన అంటున్నారు.

**సైరా నరసింహారెడ్డి జిల్లా :**

ఇదిలా ఉంటే ఏపీలో పొట్టి శ్రీరాములు అన్నమయ్య, ఎన్టీఆర్, వైఎస్సార్, ఇలా చాలా మంది ప్రముఖుల పేర్లతో జిల్లాలు ఏర్పాటు అయ్యాయని, కానీ సైరా నరసింహారరెడ్డి పేరుతో మాత్రం జిల్లా లేదని దానిని ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలా చేయడం ద్వారా ఒక స్వాతంత్ర
సమరయోధుడిని గౌరవించాలని ఆయన సూచించారు. ఇక శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవనం నిర్మాణానికి అయ్యే ఖర్చుని తాను మొత్తం భరిస్తాను అని ఆయన హామీ ఇవ్వడం విశేషం.

**పవన్ తో గట్టి దోస్తీ :**

తనకు ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో రెండు దశాబ్దాలుగా స్నేహం ఉందని విజయసాయిరెడ్డి చెప్పారు. తాను ఎపుడూ పవన్ ని విమర్శించినది లేదని ఆయన చెప్పారు. ఇక తన మీద ఎందరో ఎన్నో సెటైర్లు వేస్తున్నారు అని తాను ఎవరు ఏమనుకున్నా ఒక రైతుగా మాత్రమే ప్రస్తుతం ఉన్నాను అని చెబుతూనే అవసరం అయితే పార్టీ పెడతాను అని విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో సంచలనంగానే ఉంది.

# మరోసారి దాయాదుల సమరం

## ఒకే గ్రూప్‌లో ఇండియా, పాకిస్థాన్.. మరో మూడు జట్లు ఏవంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న టీ20 వరల్డ్ కప్ లో ఫిబ్రవరి 7 నుంచి జరగనుంది. ఈ మెగా టోర్నీ ఫైనల్ అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే కన్ఫర్మ్ కాగా.. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరనున్నట్టు వార్తలు వస్తున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈ టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో ఆసక్తి నెలకొంది. ఐదు జట్లు నాలుగు గ్రూప్ లుగా విభజించబడతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు తదుపరి రౌండ్ కు అర్హత సాధిస్తాయి. టీ20 వరల్డ్ కప్ లో ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్ లో ఉన్నట్టు సమాచారం. ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తల పరిస్థితుల కారణంగా ఇండియా, పాకిస్థాన్ జట్లను ఒకే గ్రూప్ లో ఉండవనే వార్తలు వచ్చాయి. అయితే దాయాధి జట్లు ఒకే గ్రూప్ లో ఉంచినట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇండియా, పాకిస్థాన్ తో పాటు యూఎస్ఏ, నమీబియా, నెదర్లాండ్స్ కూడా ఒకే గ్రూప్ లో సెట్ చేసినట్టు సమాచారం. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆడతాయి. పాకిస్థాన్ తమ మ్యాచ్ లన్నీ శ్రీలంకలోని ఆడనుంది. ఆతిధ్య దేశాలైన భారత్, శ్రీలంక నేరుగా ఈ టోర్నీకి అర్హత సాధించాయి. 2024 టీ20 వరల్డ్ కప్ లో సూపర్ 8 కు అర్హత సాధించిన దేశాలు 2026 వరల్డ్ కప్ కు తమ బెర్త్ లు ఖాయం చేసుకున్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, బంగ్లాదేశ్ ఈ లిస్టులో ఉన్నాయి. పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్ సూపర్ 8 కు అర్హత సాధించకపోయినా ర్యాంకింగ్స్ పరంగా అర్హత సాధించాయి. దీంతో 20 జట్లలో క్వాలిఫై మ్యాచ్ లు ఆడకుండానే ఈ 12 టీమ్స్ 2026 వరల్డ్ కప్ కు అర్హత సాధించాయి.క్వాలిఫయర్స్ ద్వారా కెనడా కూడా అర్హత సాధించి 13 వ జట్టుగా నిలిచింది. ఆ తర్వాత ఇటలీ, నెదర్లాండ్స్, జింబాబ్వే, నమీబియా క్వాలిఫై అయ్యాయి. 18, 19వ జట్లుగా ఒమన్, నేపాల్ నిలిచాయి. జపాన్ పై విజయంతో యూఏఈ 20 జట్టుగా నిలిచింది. మొత్తం 20 జట్లు టోర్నీకి అర్హత సాధించడంతో ఇప్పుడు గ్రూప్ లు ఎలా ఉండబోతున్నాయి ఆసక్తికరంగా మారింది.

**టీ20 వరల్డ్ కప్ కు అర్హత సాధించిన 20 జట్ల లిస్ట్ ఇదే:**

భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్, కెనడా, ఇటలీ, నెదర్లాండ్స్, జింబాబ్వే, నమీబియా, ఒమన్, నేపాల్, యూఏఈ

# సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా రాహుల్.. గైక్వాడ్, తిలక్ వర్మకు ఛాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో జరగబోయే మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ కు భారత జట్టు వచ్చేసింది. 15 మంది సభ్యుల జట్టును బీసీసీఐ ఆదివారం (నవంబర్ 23) ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ శుభమాన్ గిల్.. వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ గాయాల కారణంగా ఈ సిరీస్ కు దూరం కావడంతో కేఎల్ రాహుల్ కు కెప్టెన్సీ అప్పగించారు. సీనియర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీలకు జట్టులో స్థానం దక్కింది. ఆస్ట్రేలియాతో ఇటీవలే జరిగిన వన్డే సిరీస్ కు జట్టుకు దూరమైన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా తిరిగి జట్టులోకి వచ్చాడు. తెలుగు క్రికెటర్ తిలక్ వర్మకు జట్టులో చోటు కల్పించారు.

ఇటీవలే సౌతాఫ్రికా ఏ తో జరిగిన మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్న రుతురాజ్ గైక్వాడ్ స్క్వాడ్ లో స్థానం సంపాదించాడు. వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఏడాది తర్వాత భారత జట్టులోకి వచ్చాడు. పంత్ చివరిసారిగా ఆగస్టు 2024లో ఇండియా తరపున వన్డే మ్యాచ్ ఆడాడు. బ్యాకప్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ కూడా జట్టులో చోటు దక్కించుకున్నాడు. స్టార్ ఫాట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు బిజీ షెడ్యూల్ ను దృష్టిలో పెట్టుకొని వర్క్ లోడ్ మ్యానేజ్ మెంట్ కారణంగా రెస్ట్ ఇచ్చారు. అక్షర్ పటేల్ ను జట్టు నుంచి తప్పించడం ఆశ్చర్యానికి గురి చేసింది. మూడు వన్డేల సిరీస్ లో భాగంగా నవంబర్ 30 న తొలి వన్డే.. డిసెంబర్ 3 న రెండో వన్డే.. డిసెంబర్ 6 న మూడో వన్డే జరుగుతాయి. తొలి మూడు వన్డేలకు వరుసగా రాంచీ, రాయ్‌పూర్,విశాఖపట్నం ఆతిధ్యమిస్తాయి. వన్డే మ్యాచ్ లు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు జరుగుతాయి. ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకున్న టీమిండియా ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ను 1-2 తేడాతో కోల్పోయింది. డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు మొత్తం 5 టీ 20 మ్యాచ్ లు జరుగుతాయి. డిసెంబర్ 9 న కటక్ వేదికగా తొలి టీ20.. డిసెంబర్ 11 న్యూ చండీగఢ్ వేదికగా రెండో టీ20.. డిసెంబర్ 14 న ధర్మశాల వేదికగా మూడో టీ20.. డిసెంబర్ 17న లక్నో వేదికగా నాలుగో టీ20.. డిసెంబర్ 19న అహ్మదాబాద్ లో ఐదో టీ20 జరుగుతాయి. వన్డే మ్యాచ్ లో మధ్యాహ్నం 1:30 నిమిషాలకు.. టీ20 మ్యాచ్ లు రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతాయి.

**సౌతాఫ్రికాతో మూడు వన్డేలకు భారత జట్టు:**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ , నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, అర్షదీప్ సింగ్, ధృవ్ జురెల్

# రిలీజ్ చేసిన స్టార్ ప్లేయర్‌నే ఆక్షన్‌లో టార్గెట్ చేసిన ఢిల్లీ.. కారణమిదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్ కోసం ఓపెనర్ ను వెతికే పనిలో ఉంది. ఆసక్తికర విషం ఏమిటంటే ఆస్ట్రేలియా చిచ్చర పిడుగు జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. మరోసారి ఈ యువ ఓపెనర్ నే టార్గెట్ చేయనుంది. మినీ ఆక్షన్ లో మెక్‌గుర్క్ ను తక్కువ ధరకు తీసుకోవాలని ఢిల్లీ భావిస్తోందట. 2025 మెగా ఆక్షన్ లో ఈ ఆసీస్ చిచ్చర పిడుగుని రూ. 9 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ లో మాత్రం కనీస ధర రూ. 2 కోట్లకు తీసుకోనుందని సమాచారం. గత సీజన్ లో ఈ ఆసీస్ ఓపెనర్ ఘోరంగా విఫలమయ్యాడు. ఆరు మ్యాచ్ ల్లో కేవలం 55 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. దీంతో అతను ప్లేయింగ్ 11 లో చోటు కోల్పోయాడు. మెక్‌గుర్క్ లేకపోయినా ఢిల్లీ విజయావకాశాలపై ఎలాంటి ప్రభావం చూపదు అని తెలుస్తోంది. ఈ ఆస్ట్రేలియా ఆటగాడి గురించి చాలా చర్చలు జరిగినప్పటికీ ఢిల్లీ యాజమాన్యం తనను కొనసాగించడానికి ఆసక్తి చూపించలేదు. 22 ఏళ్ల జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ 2024 ఐపీఎల్ సీజన్ లో అదరగొట్టాడు. ఓపెనర్ గా వచ్చి మెరుపు ఇన్నింగ్స్ లు ఆడాడు. ఈ కారణంగా ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో ఈ ఆసీస్ చిచ్చర పిడుగుని రూ.9 కోట్ల భారీ ధరకు దక్కించుకున్నా అట్టర్ ఫ్లాప్ అయ్యాడు.

మెక్‌గుర్క్ 2023లో దేశవాళీ క్రికెట్ లో కేవలం 29 బంతుల్లోనే సెంచరీ చేసి చరిత్ర సృష్టించి వెలుగులోకి వచ్చాడు. ఈ క్రమంలో లిస్ట్-ఏ (అంతర్జాతీయ వన్డేలు, దేశవాలీ వన్డే టోర్నీలు) క్రికెట్‌లో వేగవంతమైన శతకాన్ని నమోదు చేసిన ఆటగాడిగా రికార్డులకు ఎక్కాడు. మొత్తంగా 38 బంతులు ఆడిన ఫ్రేజర్ 10 ఫోర్లు, 13 సిక్సర్లతో 125 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. బిగ్ బాష్ లీగ్ లో ఓపెనర్ గా వచ్చి పరుగుల వరద పారించి.. ఆసీస్ జట్టులో స్థానం సంపాదించాడు. వచ్చిన అవకాశాలను వృధా చేసుకున్న ఫ్రేజర్ ఆసీస్ జట్టులో చోటు కోల్పోవడంతో పాటు ఐపీఎల్ లో కూడా అతన్ని రిటైన్ చేసుకోకుండా వదిలేసుకున్నారు.

వికెట్ కీపర్ అవసరం కూడా ఢిల్లీకి ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ కాన్వేతో పాటు కివీస్ కీపర్-బ్యాటర్ సీఫెర్ట్.. మాజీ కేకేఆర్ స్టార్ క్వింటన్ డి కాక్ ఈ లిస్ట్ లో ఉన్నారు. ఈ ముగ్గురిలో ఒకరిని ఢిల్లీ కొనుగోలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జట్టులో అభిషేక్ పోరెల్ రూపంలో ఒక వికెట్ కీపర్ మాత్రమే ఉన్నాడు. రాహుల్ కు వికెట్ కీపింగ్ బాధ్యతలు అప్పగించే అవకాశం లేనట్టు తెలుస్తోంది.

**రిటైన్:** అక్సర్ పటేల్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ, అశుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, అజయ్ మండల్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, టి.నటరాజన్, ముఖేష్ కుమార్, దుష్మంత చమీర, కుల్దీప్ యాదవ్, నితీశ్ రానా.

**రిలీజ్:** మోహిత్ శర్మ, ఫాఫ్ డు ప్లెసిస్, సెడికుల్లా అటల్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, మన్వంత్ కుమార్, దర్శన్ నల్కండే, డోనోవన్ ఫెరీరా



రకుల్ ప్రీత్ సింగ్ సూర్యుడు ముద్దుపెట్టుకున్న లుక్‌లో ఆశ్చర్యపరిచింది

# ఆ మూవీలో సంయుక్తా మీనన్ బోల్డ్ గానా!



మాలీవుడ్ బ్యూటీ సంయుక్తా మీనన్ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. %-%భీమ్లానాయక్%-% తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటు పై %-%బింబిసార%-% తో మరో విజయాన్ని అందుకుంది. ఈ రెండు విజయాలు అమ్మడికి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. అటుపై కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన %-%డెవిల్%-% లోనూ మెరిసింది. మధ్యలో %-%సార్%-, -%విరూపాక్ష%-% తో మరో రెండు డీసెంట్ హిట్స్ అందుకుంది. ఈ చిత్రాలు వేటిలోనూ సంయుక్తా మీనన్ గ్లామర్ పరంగా ఛాన్స్ తీసుకోలేదు. పూర్తి నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనే కనిపించింది. తన లో నటిని మాత్రమే హైలైట్ చేసింది. అలాగని సంయుక్తా మీనన్ అందాల ఆర బోతకు వెనకడుగు వేసే నటి కాదు. కెరీర్ ఆరంభంలో మాలీవుడ్ చిత్రాల్లోనే బోల్డ్ సన్నివేశాలో చెలరేగింది. కానీ ఆ తర్వాత రొమాంటిక్ పాత్రల్లో కనిపించలేదు. అదే సమయంలో తెలుగులో అవకాశాలు రావడంతో? ఆ తరహా పాత్రలకు పూర్తిగా దూరమైంది అయింది. కానీ ఆమెలో బోల్డ్ యాంగిల్ ని మళ్లీ బోయపాటి తట్టిలేపాడనే ప్రచారం జరుగుతోంది. నటిసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను %-%అఖండ 2%-% తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. %-%అఖండ%-%కు సీక్వెల్ గా రూపొందుతున్నచిత్రమిది.

భారీ అంచనాల మధ్య డిసెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఇప్పటికే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది. బాలయ్య కెరీర్ లో తొలి పాన్ ఇండియా రిలీజ్ కావడంతో దేశమంతా చుట్టేస్తున్నారు. ఇప్పటికే ముంబై, కర్ణాటకలో ప్రచారం ముగించారు. ఈ నేపథ్యంలో సంయుక్తా మీనన్ పాత్ర గురించి ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. సినిమాలో అమ్మడు బోల్డ్ అప్పిరియన్స్ తో ఆకట్టుకుంది? అన్న చర్చ జరుగుతోంది. బాలయ్య సెకెండ్ లీడ్ కు హీరోయిన్ గా నటిస్తోంది. దీంతో పాత్రకు రొమాంటిక్ టచ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హీరోయిన్ల విషయంలో బోయపాటి అందంగా హైలైట్ చేసే క్రమంలో ఛాన్స్ తీసుకుంటారు. అందమైన నటీ మణుల్ని తనదైన శైలిలో ఆవిష్కరించడం బోయపాటి ప్రత్యేకత. ఆయన గత సినిమాల్లో నటించిన ప్రగ్యాజై శ్వాల్, సోనాల్ చౌహాన్, క్యాథరీన్ లాంటి భామలను ఎంత బ్యూటీఫుల్ గా చూపించాడో తెలిసిందే. రొమాంటిక్ సీన్ పడాల్సిన చోట పర్ఫెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేసాడు. ఈ నేపథ్యంలో సంయుక్తామీనన్ ను మాలీవుడ్ సినిమాల ఆధారంగా తీసుకుని కాస్త ఘాటుగానే చూపించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి ఈ ప్రచారంలో నిజమెంత? అన్నది తేలాల్సి ఉంది. ప్రస్తుతం సంయుక్త కిట్టీలో చాలా ప్రాజెక్ట్ లున్నాయి. సౌత్ లో అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తోంది.



షానయ కపూర్ యవ్వన శోభ తెస్తుంది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965